# నేను వారిని ప్రేమిస్తున్నానని వారితో చెప్పండి

## దేవుడు నీ యెడల కలిగియున్న ప్రేమను గూర్చి ప్రత్యక్షతను పొందుకొనుట




# జాయిస్ మేయర్

*#1 న్యూయార్క్ టైమ్స్ వారి ఉత్తమ రచయిత*

# నేను వారిని ప్రేమిస్తున్నానని వారితో చెప్పండి

# నేను వారిని ప్రేమిస్తున్నానని వారితో చెప్పండి

దేవుడు నీ యెడల కలిగియున్న ప్రేమను
గూర్చి ప్రత్యక్షతను పొందుకొనుట

## జాయిస్ మేయర్

JOYCE MEYER
MINISTRIES ®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills, Hyderabad - 500 033

Unless otherwise indicated, all Scripture quotations are taken from The Amplified® Bible (AMP). Copyright © 1954, 1962, 1965, 1987 by The Lockman Foundation. Used by permission.

Scriptures marked NKJV are taken from the New King James Version. Copyright © 1979, 1980, 1982 by Thomas Nelson, Inc.

Scriptures marked KJV are taken from the King James Version of the Bible.

Copyright © 2018 by Joyce Meyer Ministries - Asia

All rights reserved. No part of this publication may be reproduced, distributed, or transmitted in any form or by any means, or stored in a database or retrieval system, without the prior written permission of Joyce Meyer Ministries - Asia.

Joyce Meyer Ministries - Asia
Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033

Phone: +91-40-2300 6777
Website: www.jmmindia.org

Tell Them I Love Them - *Telugu (R1 - 2018)*

*Receiving a Revelation of God's Love for You*

*Printed at:*
Caxton Offset Pvt. Ltd.
Hyderabad-500 004

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | vii |
| 1 | దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు | 1 |
| 2 | నేను మంచివానిగా ఉంటున్నానా? | 7 |
| 3 | ప్రేమ అనగా సంబంధము | 15 |
| 4 | ప్రేమ, నమ్మకము మరియు విశ్వాసము | 22 |
| 5 | భయం నుండి విముక్తి | 29 |
| 6 | ప్రేమ ఇతరులను చేరాలి | 34 |
| 7 | దేవుని ప్రేమ నిన్ను మారుస్తుంది | 41 |
| నూతన జీవితానుభవము | | 47 |
| రక్షణ కొరకు ప్రార్థన | | 49 |

# ముందుమాట

దేవుడు వ్యక్తిగతంగా ప్రజలందరినీ ప్రేమిస్తున్నాడని తెలిసికొనుట అన్నిటికంటే అవసరమని నేను నమ్ముతున్నాను. ఒక క్రైస్తవుని జీవితము జయకరంగా నిలబడాలంటే ఇదే అతని జీవితానికి పునాదిగా ఉండాలి. దేవుని ప్రేమను మనకున్న స్వంత జ్ఞానముతో తెలిసికోలేము, కాని దేవుడే దానిని బయలుపరుస్తాడు ఎవరైతే దేవుని ప్రేమను గురించి ధ్యానిస్తారో, అటువంటి వారికి పరిశుద్ధాత్మ దేవుడే బయలు పరుస్తాడు. దేవుని ప్రేమను తమ స్వంత జీవితములో అవలోకన చేసుకొనుటకు, పరిశుద్ధ గ్రంథం చదువుట ద్వారా, ప్రార్థనల ద్వారానే తెలుసు కొనగలరు.

(ప్రపంచ) మానవాళి కొరకు తన యొక్క ప్రాణాలను అర్పించడానికి యేసుక్రీస్తును దేవుడు పంపాడని నమ్మట చాలా తేలికైన విషయము. భూమి మీద ఉన్న నీవొక్కనినే, దేవుడు ప్రేమించి, నీ కొరకే మరణించడానికి యేసును పంపాడని నమ్మడం కొంత కష్టతరమైన విషయమే.

చాలాకాలం నేను నిరుత్సాహపడ్డ క్రైస్తవునిగా ఉన్నాను. తరువాత దేవుని యొక్క ప్రేమను అర్థం చేసుకున్నాను. నామీద దేవునికున్న వ్యక్తిగత ప్రేమను

ఆయన తన పరిశుద్ధాత్మ కృపద్వారా బయలుపర్చాడు. ఈ ఒక్క విషయం బయలుపరచుట ద్వారా, నాజీవితం మరియు ఆయనతో నేను నడిచే విధానం పూర్తిగా మారిపోయింది.

ఈ పుస్తకం నీవు చదివేటప్పుడు నీలో ఇది ఒక నూతన ఆశను రేకెత్తించి, దేవుని ప్రేమను అర్థం చేసుకునేలా చేస్తుందని నమ్ముతున్నాను. ఆ నూతన ఆశను కలిగించి, అది నీ స్వంతమగునట్లు చేస్తుందని నమ్ముచున్నాను. ఈ పుస్తకాన్ని నెమ్మదిగా చదువుతూ, దీన్ని దేవుని వాక్య ధ్యానాంశానికి, బైబిలు చదవడానికి ఉపకరణంగా చేసుకుంటూ, నీకు వచ్చే ఆలోచనలు ఈ పుస్తకంలో కూడా ఉన్నాయని తెలుసుకోవాలి.

నేను దేవునికి వేరుగా లేనని, నాకేదైతే బయలుపర్చబడిందో, నేనేదైతే ఆయన కృపద్వారా దేవుని వాక్యాన్ని అర్థం చేసుకున్నానో, దాన్ని వినయ పూర్వకముగా మీకు అందిస్తున్నాను.

# నేను వారిని ప్రేమిస్తున్నానని
# వారితో చెప్పండి

# 1

# దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"

– యోహాను 3:16

దేవునికి ఒక కుటుంబము కావాలి. కాబట్టి దేవుడు మనందరిని ఆయన బిడ్డలుగా చేసుకొన్నాడు. దేవుడు మనలను మామూలు బిడ్డలుగా ఉండకుండా, తన బిడ్డలుగా ఉండాలని కోరుచున్నాడు. మనందరిని ఆయనపై ఆధారపడి, ఆయనచేత ప్రేమింపబడే వారిగా ఉండాలని కోరుతున్నాడు. మన అవసరాలలో ఆయనపై ఆధారపడే వారిగాను, ఆయన యందు విశ్వాసముంచే వారిగాను ఉండాలని ఆయన కోరుచున్నాడు. నీతో వ్యక్తిగతంగా సహవాసంలో ఉండాలని కోరుచున్నాడు.

చాలామంది యోహాను సువార్త 3:16లో వ్రాసిన దాన్ని ఎక్కువగా చేసి చూస్తారు. అవును, యేసు లోకము కొరకు చనిపోయాడని నాకు తెలుసు,

కాని మనం మామూలు మనుష్యుల్లా యేసు చనిపోయాడని తలంచలేము. ఆయన మనలో ప్రతి ఒక్కరి కొరకు చనిపోయాడు, నీ కొరకు చనిపోయాడు.

ప్రపంచమంతటిలో నీవు ఒక్కడివే ఉన్నట్లయితే, నీ ఒక్కడికొరకు ఆయన చనిపోయి ఉండేవాడే. అన్నిరకాల శ్రమలను నీకొరకు ఆయన భరించి ఉండేవాడే. ఆయన నీ కొరకే చనిపోయాడు. ఎందుకంటే దేవుడు నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడు. శాశ్వతమైన ప్రేమతోనే నిన్ను ప్రేమిస్తున్నాడు.

నేను ఒకరోజు రోడ్డుపై కారును నడుపుతున్నప్పుడు, దేవుడు నాహృదయముతో మాట్లాడినాడు. ఆయన నాకు చెప్పినదేమంటే "జాయిస్ మేయర్ నీవు నా కనుపాపవి" ఆ మాటలు బైబిలు గ్రంథంలో ఉన్నదని నాకప్పటికి తెలియదు. వెంటనే సైతానుడు నా హృదయంలో ఒక ఆలోచన పుట్టించి ఇలా చెప్పాడు "ఈ మాట నీ హృదయంలో గర్వంగా లేదా? నీవు ఎవరిని అనుకుంటున్నావు?" దీన్ని బట్టి నా మనసులో నేను "అయ్యో! నేనలా ఆలోచించకూడదని" అనుకున్నాను. ఇటువంటిది మన సహజ ఆలోచనలకు వ్యతిరేకంగా మనలను తీసుకెళ్ళి, మనమేదో ప్రత్యేకవారమని, బహుకరింప బడినవారమని, వ్యత్యాసమైనవారమని తలంచునట్లు చేస్తుంది. మనలో ప్రతివారు ఒక్కొక్క రీతిలో ప్రత్యేకంగా సృష్టించబడ్డాము. మన పొరుగువానికి మనకు తేడా ఉండునట్లు చేయబడ్డాము.

నేను ఈ రీతిగా ఆలోచిస్తున్నప్పుడు, ఒక స్త్రీ సూపర్ మార్కెట్లో యాపిల్ పండ్ల బుట్టతో నిలబడినట్లు నా మనసులో దేవుడు కనబరచాడు. ఆ బుట్టలో ఉన్న పండ్లన్నింటిని చూచి, దానిలో అతి శ్రేష్టమైన దానిని తీసుకొన్నది. దీని ద్వారా దేవుడు నాతో మాట్లాడినదేమంటే ఆ శ్రేష్టమైన పండు నేనేనని, నేనొక ప్రత్యేకమైన దానినని చెప్పాడు. ఇది చూడ్డానికి సరైనదిగా కనబడకపోయినా, దేవుడు మనందరితో ఇలాగే చెప్పుచున్నాడని గ్రహించగలవు. అందరూ చెడ్డవారని, నీవు ఒక్కడివే మంచివాడవని ఆయన చెప్పడం కాదు.

మనమందరము ప్రత్యేకింపబడిన వారమనే దేవుడు చెప్పుచున్నాడు. ఈ మాట దేవుని వాక్యములో ఉంది, మరియు ఈ వాక్యము మనందరికొరకు చెప్పబడింది. నీవు దేవుని కనుపాపవాంటివాడవు.

దేవుడు నాతో ఏది చెప్పాడో అది నేను పొందలేకపోతున్నాను. కారణం, నేను దేవుని చేత తృణీకరింపబడిన దానను అనే నేరాభావంతో ఉన్నాను కాబట్టి నాకది దొరుకుతుందాయని అనుకున్నాను. రెండుదినములైన తర్వాత నా బైబిలు గ్రంథాన్ని తెరచి కీర్తనలు 17:8 చదువుచున్నప్పుడు, నా కళ్ళు వికసించినవి. "ఒకడు తన కనుపాపను కాపాడుకొనునట్లు, నన్ను కాపాడుము" అహా! ఇది నిజంగా దేవుని మాటే. నేను దేవుని కనుపాపలాంటి దానినని చెప్పాను. నేను చాలాకాలంగా ఈ విషయాన్నే ధ్యానిస్తూ ఉండేదానను. నేనలా తలంచినపుడల్లా దేవునికి నేను ప్రత్యేకమైన దానిగా భావించేదానను.

ప్రజలు ఒకరిచేత ప్రేమించబడాలని తృష్ణ మరియు వాంఛకలిగి, మరియు ప్రేమించబడాలనే కోరిక కలిగియుంటారు. దేవుడు ఆ రీతిగా మనలను సృష్టించాడు. మనలో చాలామంది దేవుడు లోకాన్ని ప్రేమించాడని, యేసును ప్రేమించాడని అనుకుంటూ, వారిని దేవుడిలా ప్రేమిస్తున్నాడాయని సందేహపడుతుంటారు. దేవుడు యేసు ప్రభువును ఎలా ప్రేమించాడో, అలానే లోకంలో ఉన్న అందరిని దేవుడు ప్రేమిస్తున్నాడని వాక్యం చెప్పుచున్నది. యేసును ప్రేమించినట్లు దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. యోహాను 5:20లో ఉన్న వాక్యాన్ని చూద్దాం.

"తండ్రి కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్యపడునట్లు వీటి కంటె గొప్ప కార్యములను ఆయనకు అగపరచును".

దేవుడు ఇక్కడ చెప్పేదేమనగా "యేసు ద్వారా నేనీ గొప్ప కార్యములు చేయుచున్నాను. మీరు ఆశ్చర్యపడేరీతిలో ఇంకా గొప్ప కార్యములు యేసు

ద్వారా చేస్తాను". ఇలాంటి ఆశ్చర్యకార్యాలు, భక్తిపూరితమైన కార్యాలు దేవుడు చేస్తున్నాడని నీకు తెలుసా? ఇలాంటి విషయాలు బైబిలు గ్రంథంలో చదువుతాము, కాని తరచుగా దేవుడు మన కొరకేమి చేయాలని తలంచుచున్నాడో ఆ విషయంలో తప్పిపోతూ ఉంటాము. క్రీస్తు ద్వారా దేవుడు ఎలాంటి అద్భుత కార్యాలు చేస్తున్నాడో చూడాలని, ఆశ్చర్యపడాలని కోరుతున్నాడు, ఓ దేవా, క్రీస్తు ద్వారా నీవు చేసిన కార్యములు ఆశ్చర్యములు. బైబిలు గ్రంథంలో యోహాను 14:12లో క్రీస్తు ఈ రీతిగా చెప్పుచున్నాడు "నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను".

దేవుడు నీ ద్వారా కూడా అలాంటి కార్యాలు చేస్తాడు, ఎందుకనగా యేసు తన తండ్రి వద్దకు వెళ్ళాడు గనుక నీవు అంతకంటే గొప్పకార్యాలు చేయగలవు. దీనిని నీవు నమ్ముచున్నావా? నిజముగా దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని, తన పనికై నిన్ను వాడుకుంటాడని నీవు నమ్ముచున్నావా?

నేను ధ్యానించేటప్పుడు దేవుడు నాతో చెప్పినదేమంటే జాయిస్, నేను ప్రజలను ప్రేమిస్తున్నాను, గనుక ప్రతిరోజూ ప్రజల కొరకు అనేక పనులు చేస్తున్నాను. కాని వారు వాటిని గ్రహించుట లేదు. మీరసలు వాటిని చూడడమే లేదు. నీకొక ఉదాహరణ చెబుతాను. నేను ప్రతిరోజూ "ఉదయించు" అని సూర్యునితో చెప్పినప్పుడు, అది జాయిస్ కొరకు, బెట్టీ కొరకు, జమై కొరకు (నీ పేరును ఇక్కడ వ్రాయుము) సూర్యుడు ఉదయిస్తాడు.

కొంచెం ఆగి ఆలోచించు. సూర్యుడు ప్రతిదినం ఆకాశంలో నీకొరకు ఉదయిస్తున్నాడు. అవును సూర్యుడలానే చేస్తున్నాడు! అది అలా జరిగిపోతూనే ఉంది. సూర్యుడు ప్రతిరోజు ఉదయిస్తాడని మనకు తెలుసు, కాని సూర్యుడు

నీకొరకు ఉదయిస్తున్నాడని తెలుసుకోవాలి. వర్షాకాలంలో వర్షం కురుస్తున్నప్పుడు, అది నీ కొరకు వచ్చిందని తెలుసుకో మరియు మంచు కురిసిందంటే అది నీ కొరకేనని, దేవుడు ఆ రీతిగా నిన్ను ప్రేమిస్తున్నాడని తెలుసుకోగలవు.

ద్వితీ.కా. 7:9లో "కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును, వేయితరములవరకు కృపచూపువాడును, నమ్మతగిన దేవుడుననియు, తన్ను ద్వేషించువారిలో ప్రతివానిని బహిరంగముగా నశింపజేయుటకు వానికి దండన విధించువాడనియు, నీవు తెలిసికొనవలెను".

వెయ్యి తరములవరకు దేవుని ప్రేమను పొందాలని నీవు అనుకొను చున్నావా? చూడండి. ఆయన నిత్యము ఉండే దేవుడు. ఆయన క్షీణించి పోయేవాడు కాదు. చాలామంది తప్పిపోతూ గందరగోళ పరిస్థితుల్లో ఉన్నామని తలంచుతూ ఓటమి వలన దేవుడు క్షీణించి పోయాడని అనుకుంటారు కాని మనమలా చేయకూడదు. ప్రేమ అనేది తరిగిపోయేది కాదు. దేవుడు నిన్ను ప్రేమించకుండా, నీవు అడ్డుపడలేవు. ప్రేమనేది దేవుడు చేసే అనేక పనుల్లో ఇది ఒకటి కాదు. అసలు దేవుడే ప్రేమయైయున్నాడు.

ఈ భూమిపై జీవించిన ఎటువంటి మురికి వాడినైనా, పాపంలో పండిపోయిన వాడినైనా, యేసు కళ్ళల్లో ఉమ్మివేసిన వాడినైనా "నీతో నాకేమి పనిలేదు, నేను నరకానికి పోవడానికి సంపూర్తిగా ఇష్టపడుతున్నానని" చేప్పేవాడిని కూడా దేవుడు ప్రేమిస్తాడు. అలాంటప్పుడు దేవుని చేత ఎన్నిక చేయబడి, దేవుని పనికొరకు ప్రత్యేకింపబడిన వారిని దేవుడెందుకు ప్రేమించడు?

"యేసును నాహృదయంలోనికి తీసుకొని, ఆయన్ని ప్రేమిస్తానని" నీవు ఇదివరకే చెప్పియున్నావు. యేసు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవెంత వరకు నమ్ముచున్నావని నేను నిన్ను అడుగుచున్నాను.

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనేది చాలా సాధారణ/సులువైన వార్త. అయితే ఇదే నీవు నీ జీవితంలో పునాది రాయిగా ఉంటూ, ప్రతి విషయాన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది.

నీవు ఏ సంగతులను నేర్చుకున్నావో, ఎంత కష్టపడి చదువుచున్నావో, అదంతా దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనే సత్యాన్ని నీవు గ్రహించలేక పోయినట్లయితే, నీవు దేవునికి దూరంగా వెళ్ళిపోతున్నావన్న మాట. దేవుడు నిన్నెంతగా ప్రేమిస్తున్నాడనేది తెలుసుకోవడమే నీ జీవిత విశ్వాసానికి పునాదిగా ఉంటుంది. అది నీలో ఉన్న పాపం నుండి నిన్ను విముక్తునిగా చేస్తుంది. ఎలాంటి భయం లేకుండా దేవుని సేవకు నిన్ను సమర్థునిగా చేస్తుంది. *దేవుని యొక్క ప్రేమను నీవు తీసుకుంటున్నావా?*

# 2

# నేను మంచివానిగా ఉంటున్నానా?

“ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవునిప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను.

నీతి మంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.

కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము.

ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణముద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము".

—రోమా 5:5-10

మనమేమి తప్పు చేయనంత కాలము దేవుడు మనలను ప్రేమిస్తూ ఉంటాడని చాలామంది నమ్ముతూ ఉంటారు. చాలామందికి వారంటే వారికి అంత ఇష్టం ఉండదు. కాబట్టి వారంటే దేవునికి కూడా ఇష్టం ఉండదనే నిర్ణయానికి వస్తారు. అయినా బైబిలు చెప్పేదేమంటే, "నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటి వాడు?" (కీర్తనలు 8:4). వాస్తవంగా చూస్తే మనము దేవుని సృష్టిలోని భాగమే. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. ఎందుకంటే ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. ఆయనే ప్రేమయైయున్నాడు (1 యోహాను 4:16).

నిన్ను ప్రేమిస్తున్నాడు, మరియు నీవు ప్రత్యేకమైన వాడవు. దాన్ని బట్టి విశేషమైన వాడివి మరియు ప్రత్యేకమైన వాడివని అర్థం. నేను నీలాగా ఉండలేను. నీవు నాలాగా ఉండలేవు. మరొకనివలె ఉండాలని చూస్తే, అది మనం దౌర్భాగ్య స్థితిలో ఉన్నట్లే. ఇలా చేయడమంటే మనం సాతానుకు మంచి వాళ్ళం కాదని చెప్పే అవకాశం యిచ్చినట్లే అవుతుంది. దీని వలన నీవు దేవునితో మంచిగా లేనట్లే అవుతుంది.

యేసు నీ కొరకు మరణించడానికి నీవు చాలా గొప్పవాడివనా లేక ఆశ్చర్యవంతుడవనా ఆయన నిన్ను ప్రేమించడానికి? బైబిలు గ్రంథం చెప్పేదేమంటే ఆయన నిన్ను ప్రేమించి నీకొరకు చనిపోయాడు. "దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను

పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8, 9). నీవు దినదినము చేసే తప్పులన్నీ తీర్చడానికే నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన నిన్ను శక్తివంతునిగా, జయకరంగా చేయడానికి నిన్ను ప్రేమిస్తున్నాడు.

ఒకరోజున దేవుడు మన తప్పిదాలను, నేరాలను ఎలా చూస్తాడో ఒక ఉదాహరణ రూపంగా నాకు చూపించాడు. మూడు నాలుగు సంవత్సరాలున్న బిడ్డ ఎలా తన తల్లి ఇంటి పనులు చేయడం గమనిస్తుందో ఆలోచించు. తల్లిని బాగా ప్రేమించే బిడ్డ నీళ్ళతో ఉన్న చిన్న బకెట్‌ను, చిన్న గుడ్డ ముక్కను తీసికొని కిటికీ ముందు భాగం దగ్గరకెళ్ళి, ఆ కిటికీని నీళ్ళతోరుద్ది, గుడ్డను తెచ్చి ఆ కిటికీను తుడుస్తుంది.

కాని ఆ కిటికీ చారలు చారలుగా, అలికినట్లుగా, సబ్బు మరకలతో నిండి ఉంటుంది. ఆ బిడ్డ ఏమిచేసిందో నీవు చూచినప్పుడు, నీవు ఉపయోగించిన మంచి గుడ్డముక్కనే తీసుకుంది. దానిని పిండాలనుకుంది. ఆ బిడ్డ లోనికి వచ్చి, మృదువైన స్వరంతో "అమ్మా! నేను ఈ కిటికీని తుడిచాను. నేనొక మంచి పని నీకొరకు చేసాను. అమ్మా! నిన్ను నేను ప్రేమిస్తున్నాను" అంటుంది.

ప్రేమగల తల్లి ఏమంటుందంటే "నీవు ఒక గొప్ప పనిచేశావు. నీ సహాయానికి వందనములు" అంటుంది. పాప తన పనిలో ఉన్నప్పుడు ఇలాంటి పని మరియొకసారి చేయవద్దని ఆ బిడ్డను ప్రోత్సాహకరమైన మాటలతో చెబుతుంది.

దేవుడు కూడా ఇలానే మనకొరకు చేస్తాడని చెప్పుచున్నాడు. నిత్యం మనలో ఉండే ఇటువంటి చారలు పరిశుభ్రం చేస్తాడు. నీకు తెలిసినంత వరకు నీవు మంచి పనులు చేయాలనే దేవుడు నీ నుండి కోరుకుంటున్నాడు. నీవు చేయలేని పని చేయాలని దేవుడు నీనుండి కోరడం లేదు. నీవు "దేవా!

నీవు న్యాయవంతుడవు, నేను అవినీతిమంతుడను. నేను ప్రయత్నించాను గాని, మార్చుకోలేకపోతున్నానని నీవు చెప్పగలిగితే దేవుడు నీలో మార్పు తప్పక తీసుకువస్తాడు. దేవుని సహాయం లేకుండా నీ అంతట నీవు మంచిగా ఉండలేవని, ఆయన నిన్ను మారుస్తాడు."

యోహాను 3:34,35లో

> "ఆయన సాక్ష్యం అంగీకరించిననాడు. దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసియున్నాడు. ఏలయనగా దేవుడు తాను పంపినవానికి (దేవుని సువార్త ప్రకటించేవానికి) కొలతలేకుండా ఆత్మను అనుగ్రహించును గనుక ఆయన దేవుని మాటలే పలుకును. తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయనచేతికి సమస్తము అప్పగించియున్నాడు".

ఒకరోజు నేను బైబిలు చదువుతూ, పై వాక్యాన్ని ధ్యానిస్తున్న సమయంలో, దేవుడు తన పరిశుద్ధాత్మను కొలతకొలిచి మనకివ్వడని తెలుసుకున్నాను. అప్పుడు సంతోషంతో గొప్ప కేక వేశాను. దేవుడిక్కడొక చిన్నముక్క, అక్కడొక చిన్నముక్క ఇవ్వడు.

దానికి బదులుగా "ఇదిగో! నా దగ్గరున్నది సంపూర్తిగా తీసుకో" అంటాడు. దేవుని ప్రతివిధమైన శక్తి ప్రేమలు నీకు అందుబాటులోనే ఉన్నవి. నీకేది కావాలో అవన్నీ దేవుని వద్ద ఉన్నవి, ఉన్నదంతా తీసుకోమనే దేవుడు కోరుతున్నాడు. ఎందుకని? దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు గనుక. నీవు వాటిని పొందేంత యోగ్యత గలవాడవని కాదు గాని, నీవు అలా పొందడానికి కావల్సినంత ఏలాగు చేయలేవు. నీవు దాన్ని తీసుకోగలిగినంత మంచి వాడివని గాని, చురుకైన వాడివని కాదు. కాని దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు కాబట్టే యివ్వాలనుకుంటున్నాడు.

ద్వితీ. 7:6,7లో చెప్పేదేమంటే "నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠితజనము, నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనముల కంటె నిన్ను ఎక్కువగా ఎంచి, నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను. మీరు సర్వజనముల కంటె విస్తారజనమని యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచుకొనలేదు. సమస్త జనములకంటె మీరు లెక్కకు తక్కువేగదా!"

ప్రత్యేకమైన జనాంగముగా దేవుడు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకున్నట్లే, సంఘములో ఉన్న మనము కూడా ఈనాడు ఆత్మీయమైన ఇశ్రాయేలు జనాంగము వంటి వారము. కాబట్టి ఈ వాక్యము ఇశ్రాయేలీయుల కెలాంటిదో, ఈనాడు నీకు అలాంటిదే. "మీరు లోకములో ఉన్న జనాంగము కంటె ఎక్కువ వారని మిమ్ములను నేను ఏర్పాటు చేసుకోలేదని" దేవుడు చెప్పుచున్నాడు. దీన్ని మనం ఈనాడు పోల్చుకున్నప్పుడు దేవుడు చెప్పేదేమంటే "మీరు అన్ని మంచి పనులు చేస్తున్నారని, అద్భుతకార్యాలు చేస్తున్నారని మిమ్ములను ఏర్పాటు చేసుకోలేదు" అని చెప్పుచున్నాడు.

దేవుడు పదే పదే చెప్పేదేమంటే ఇశ్రాయేలీయులు అందరికంటే తక్కువ జనాభా కలిగినవారు. యదార్థంగా చెప్పాలంటే నీవు నా వలె ఉన్నావు. నీవు కూడా రక్షింపబడక మునుపు అందరి కంటె దౌర్భాగ్యుడవుగా ఉన్నావని నీవు తలంచి ఉండవచ్చును, అయినా 8వ వచనములో దేవుడు చెప్పుచున్నదేమంటే,

"అయితే యెహోవా మిమ్మును ప్రేమించువాడు గనుకను. తాను మీ తండ్రులకు చేసిన ప్రమాణమును నెరవేర్చువాడు గనుకను, యెహోవా బాహుబలము చేత మిమ్మును రప్పించి దాసుల గృహములో నుండియు ఐగుప్తు రాజైన ఫరో చేతిలో నుండి మిమ్మును విడిపించెను".

ఇదే నీవు గొప్పగా మాట్లాడడానికి మూలకారణం. దేవుడు చెప్పేదేమంటే, "నా ప్రేమను నీకిచ్చాను. నిన్ను పవిత్రునిగా చేశాను" అని. నీవు నాకు ప్రత్యేకింపబడిన వాడవని చెప్పాను. నీవు మంచి వాడవని, అద్భుతమైన

వాడివని కాదు. కాని నిన్ను నేను ప్రేమిస్తున్నాను కాబట్టి నిన్ను ఏర్పాటు చేసుకున్నాను. ఈ రోజు దేవుడు నిన్నేమి చేయమంటున్నాడో నీకు తెలుసా? ఆయనను అంగీకరించి, ఆయన ప్రేమను తీసుకోమనే నిన్ను కోరుతున్నాడు.

మనలో చాలామందికి ఉన్న గొప్ప సమస్యేమిటంటే మనమంటే మనకిష్టం ఉండదు. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడంటే మనం నమ్మం. ఇతరులు మనలను ప్రేమిస్తున్నారని నమ్మం. మనమిలా చెడుగా ఉంటే మనలనెవరు ప్రేమిస్తారని మనమనుకుంటాం. నేను అసహ్యంగా, రోతగా ఉన్నానని నీవు నమ్మి అలానే ఆలోచిస్తు ఉంటే, అలానే నీ హృదయంలో ఉన్న మురికి రూపం నుండి నీవు బయటపడలేవు.

నాకున్న పెద్ద సమస్య, నేనంటే నాకు ఇష్టం లేకపోవడమే. నా సమయంలో నూటికి డెబ్బయి అయిదు శాతం నాలో మార్పు రావాలని ప్రయత్నం చేయడం కోసమే వెచ్చించాను/గడిపాను. నేను అనుకున్నాను నేను చాలా మాట్లాడతానని. కాబట్టి నేనింకా ఎక్కువగా మాట్లాడడానికి ఇష్టపడను. ఒకవేళ నేను మాట్లాడలేదనుకోండి, నేను కృంగిపోవడం జరగడమే కాక ప్రతివాడు ఎందుకునేనిలా అయ్యానని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు. 'మీరు నాకు పెద్ద నోరుందని చెప్పారు గదా! నన్ను ఒంటరిగా ఉండనివ్వండి. నేను నిశ్శబ్దంగా ఉండాలనుకుంటున్నానని' నేను ఆలోచిస్తూ ఉంటాను.

నేనెన్ని సంవత్సరాలు ఈరీతిగా ఉన్నానో మీకు చెప్పలేను. అయినప్పటికిని నేను మాట్లాడే ప్రతి మాటకు ఏవో బాధలొచ్చి పడుతూనే ఉన్నవి. చాలామంది యిదే రీతిగా మాట్లాడే వారందరి పెళ్ళిళ్ళు నిశ్శబ్దంగా ఉండే భాగస్వాములతో జరిగాయి. సైతాను పెద్దనోరు నీకుందని నీకు గుర్తుచేస్తూనే వుంటుంది. దీనినే దండనము అని పిలుస్తారు.

దేవుడు నీవు దండనకు పాత్రుడవు కాకుండా ఉండాలని కోరుతున్నాడు. దానికి గాను నీవు స్వతంత్రునిగా ఉండాలంటే నీకు విశ్వాసము, ధైర్యము

ఉండాలి. నీవెంతటి పాపివైనప్పటికీ, నీ పాపాల కొరకు నీవేమి చెల్లించనక్కరలేదని నీకు తెలుసా? నీవు తప్పుచేసినప్పుడు దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని తెలిసికోవడం నిజంగా చాలా కష్టమైన విషయమే.

అన్ని సమయాల్లో సాతానుడు నీవెంతటి దుర్మార్గుడవో, ఎంతటి చెడ్డవాడివో, ఎంతటి మురికివాడివో అనేది పదేపదే నీ మనసులో పుట్టిస్తాడు. ఇప్పుడిది చేశావు. నీవంటే ఎవరనుకున్నావు? నీవు చేసిన చెడ్డ పనులన్నింటిని గూర్చి దేవుడు నిన్ను దీవిస్తాడా? నీవు ఇతరులకు సాక్షిగా ఉండగలవా? నీవు మంచిగా బ్రతకగలవా? ఈ రకంగా సాతాను చెబుతాడు.

అటువంటి సమయంలోనే నీవు ధైర్యముగా నిలువబడి నీ అంతరాత్మతో ఈ రీతిగా చెప్పాలి "తండ్రీ! నేను తప్పు చేసాను. యేసుక్రీస్తు రక్తముద్వారా నన్ను క్షమించుమని అడుగుచున్నాను. ఇది నా మనస్ఫూర్తిగానే అడుగుచున్నాను. నీ క్షమాపణ నాకు కావాలి. సాతానా! నీవు నా వద్దనుండి వేగంగా వెళ్ళిపో. యేసు నా కొరకు పాప ప్రాయశ్చిత్తం చేశాడు, కాబట్టి ఈ విషయంలో నీకెట్టి సంబంధము లేదు". ఇప్పుడు నీవు ఆనందంగా సంతోషంగా ఉండగలవు. కాని అలాంటి తెలివితుక్కువ పనులే మళ్ళీ మళ్ళీ చేస్తున్నాని నీవు ఆలోచిస్తూ ఉండవచ్చు, నీవు చేసిన దానికి దోషియని తీర్పు పొందేవరకు నీవిలా చేస్తూనే ఉంటావు.

ఇటువంటి నేరాలు చేయడం, దోషిగా ఉండటము నిన్ను కృంగదీసి, నిన్ను నిరుత్సాహపరచి, నీవు స్వతంత్రుడవుగా జీవించలేని పరిస్థితికి తీసుకొని వెళుతుంది. ఇలాంటివి నిన్ను అధైర్యపరచి పాప ప్రాయశ్చిత్తం లేకుండా చేస్తాయి. నీవు ధైర్యంగా ఉంటూ విశ్వాసమూలంగా పనిచేస్తూ, వాటికతీతంగా నిలబడి నేనిక తప్పులు చేయనని చెప్పాలి. సాతాను అప్పుడు నీతో "నీవు ఏమైనా చెడ్డగా ఆలోచిస్తున్నావా? కనీసం కొన్ని గంటలైనా నీవు చెడ్డవానిగా ఎందుకుండకూడదు? వాస్తవంగా నీవు చేసినది మంచి పనికాదు" అని

అంటుంది. దానికి నీవు చెప్పవలసిన జవాబు "నీవు చెప్పేది అసలు నిజం కాదు. నేనలా చెప్పడం తప్పని నేననుకోవడం లేదు. మొదటిలో సాతానుతో ఈ రీతిగా చెప్పడము కష్టతరమైన విషయమే. కాని మూడు నాలుగు సార్లలా చెప్పగలిగితే, ఇక దాన్ని పట్టుకొని వ్రేళాడగలవు."

యెషయా గ్రంథం 53వ అధ్యాయం 5, 6 మరియు 11వ వచనం చూస్తే, ఆయన మన పాపములను తీసికొనుటే గాక మన దోషాలను భరించాడు (దీనిలో మన ప్రాయశ్చిత్తం కూడా ఉంది). సాతాను నిన్ను శిక్షనుండి బయట పడేయాలని చూడడు. ఎందుకు? నీవు దోషియని తీర్పు పొందినట్లయితే, దేవుని ప్రేమను నీవు పొందలేవు. ఈ దోషమే నిన్ను దేవుని నుండి వేరుచేసి, నీకు దేవునికి మధ్య ఇనుపగోడలా అడ్డు నిలుస్తుంది. నీవు దోషిగా నిలబడినప్పుడు, తండ్రియైన దేవుని నీవు చూడలేవు. నీవు చూడగలిగేదంతా నీ ముందున్న దోషాన్ని, పాపాన్ని మాత్రమే.

"నా కృప నీకు చాలును" అని దేవుడు చేప్పే దానివలన నీ దోషాల నుండి నీవు విమోచన పొంది స్వతంత్రుడవుగా నడువగలవు. ఆయన ఉద్దేశ్యం అదే. ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు. దేవుని కృప, పాప క్షమాపణ అనేవి దేవుడు ఉచితంగా ఇచ్చే బహుమానాలు. ఈ రోజే వాటిని పొందుకొనుము.

# 3

# ప్రేమ అనగా సంబంధము

"మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగినవారమై (అర్ధం చేసుకొని, కనుగొని, వివేకముగా తెలుసుకొని, గమనించుట ద్వారా, అనుభవము ద్వారా) దాని నమ్ముకొని యున్నాము; (అంటి పెట్టుకొనుట, విశ్వాసం కలిగి వుండుట, ఆధారపడి వుండుట). అట్టి వాడు దేవుని యందున్నాడు. మన ఎడల దేవునికి వున్న ప్రేమను మనమెరిగిన వారమై దానిని నమ్ముకొని యున్నాము. దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచి యున్నాడు, దేవుడు వాని యందు నిలిచియున్నాడు."

– 1 యోహాను 4:16

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నట్లు నీవు ఎలా దాన్ని తెలుసుకొనగలుగుతావు మరియు అర్ధం చేసుకోగలవు? ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకోలేకపోతే, అర్ధం చేసుకోలేకపోతే దేవుడు నిన్ను ఎంతగా ప్రేమించినా, దానివలన

నీకు మంచి జరుగదు. ఒకడు నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకున్నప్పుడు, దాని వలన నీకెంత మంచి జరుగునో నీకు తెలుస్తుంది. ఒకడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు గ్రహించినప్పుడు నువ్వెంత హాయిగా, ఆశ్చర్యపడుతూ ప్రపంచమే నీ వెంట వస్తున్నట్లుగా భావిస్తావు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు, మరియు ఆ ప్రేమ ఎలాంటిదో నీకు చూపించాలనుకుంటున్నాడు. ప్రతిదినం నీవు ఆయనతో సమయం గడపాలని కోరుకుంటున్నాడు.

దేవునితో నీకు వాస్తవంగా వ్యక్తిగతంగా సంబంధ బాంధవ్యాలు ఉంటున్నాయా? నేనెప్పుడో రక్షింపబడ్డాను కాబట్టి దాని ద్వారా దేవునితో నిజమైన, సంతోషకరమైన సహవాసం ఉందని కాదు. నేను ఉదయాన్నే నిద్ర నుండి లేచి కళ్ళు తెరిచేటప్పుడు, నేను మొదటగా దేవుని గురించి ఆలోచిస్తాను. నేను రాత్రి పరుండబోయేటప్పుడు ఆఖరిగా నేను ఆలోచించేది దేవుని గురించే. ఈ రెంటికి మధ్య పగలంతా దేవుని గురించే ఆలోచిస్తాను. ఇంతకుమించి ఈ లోకంలో దేవుని సేవించడం, ఆయనను సంతోషపరచడంకంటే ఎక్కువగా నేను కోరుకునేదేమీ లేదు. అంతకు మించి ఆయన కొరకు నీవు చేయగలిగింది లేదు.

మనలో దేవుని రూపంలో ఉన్న ఖాళీని దేవుడు తప్ప మరెవరు పూడ్చలేరు. నీవు దేని వెంట పరిగెత్తినా నీకు ఎన్ని ఆశలు ఉన్నా దానిని పూడ్చాలంటే దాన్ని దేనివలన మనం పూడ్చలేము. నాకు ఇదివరకే తెలుసు, నేను యేసును ఆహ్వానించానని నీలో నీవు చెప్పుకోవచ్చు అయితే ప్రతినిమిషము, ప్రతిదినము, అన్ని పరిస్థితుల్లోను క్రీస్తును నీవు పొందగలుగుతున్నావా? దేవుని ప్రేమను తీసుకోగలుగుతున్నావా?

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు *మరియు నీవు ఆయనకు ప్రత్యేకింపబడిన వాడవు.* ఆయనతో సహవాసం చేయటానికి మనలను ఆయన సృజించినాడు. నీ జీవితాన్ని గూర్చి ఆయనకున్న పెద్ద కోరిక నిశ్చయమైన ఇష్టత ఇదే. ఆయన

తన సింహాసనం పైన అనుకొని ప్రతి దినం మనతో "శుభోదయం! నేను నిన్ను ప్రేమిస్తున్నానని" చెప్పుచున్నాడు.

నా స్నేహితురాలైన ఒకామె ప్రార్థించే సమయంలో ఆమెకు దర్శనం కలిగింది. ఉదయం లేచే సమయానికి తండ్రియైన దేవుడు అమెరికా దేశంలో ఉన్న ప్రజల మధ్య వెళ్ళినట్లుచూసింది. వాళ్ళతో సహవాసం కలిగి వాళ్ళతో మాట్లాడడానికి ఆయన బల్లవద్ద కుర్చీలో కూర్చుని, అక్కడవున్న ప్రజలు లేచి నిలువబడి, వెళుతూ వస్తూ, వెళుతూ వస్తూ ఉన్నారు. వాళ్ళంతా దేవునికి చెప్పేదేమంటే "తర్వాత వస్తాము. దేవా, కొద్ది సమయం నీవక్కడే ఉండు, నా పని ముగించుకున్న వెంటనే నేను నీతో మాట్లాడతాను. దేవా, నీతో సహవాసం చేయడానికి నేను తరువాత వస్తాను. దేవా తర్వాతనే వస్తాను".

ఆ రోజు ముగిసే సమయానికి ఈ దృశ్యం చూసిన ఆమె హృదయం పగిలిపోయింది. ఎందుకంటే ఆమె దేవున్ని చూసింది. ఆయన భుజాల మీద వ్రాలింది. ఆరోజున ఎవరూ ఆమెతో మాట్లాడటానికి ఆయన దగ్గరకు రాలేదు.

నీవు తీరుబాటు లేకుండా ఎక్కువగా పనిచేయవద్దు. నీవు దేవునితో కలిసి ప్రార్థించడానికి, ఆయనతో కొంత సమయం గడపడానికి నీకు సమయం లేకపోతే, నీవు తీరుబాటు లేకుండా ఉన్నావన్నమాట. కొంత సమయం తీసుకొని నీవు దేవునిని ఎంతగా ప్రేమిస్తున్నావో, ఆ విషయాన్ని దేవునితో చెప్పుము, అంతా అయిపోయిన తర్వాత నీవు ఎంత అరచినా అక్కడ దేవుడు తప్ప మరెవరూ ఉండరు. అక్కడ అలాగే ఉంటుంది. నీవు దేవునితో మంచి సంబంధం లేకపోయినట్లయితే కొద్దిగా ఆలస్యం అయినా ప్రారంభించు. దీని అర్థం నీవు పరలోక రాజ్యానికి వెళ్ళవని కాదు, కాని జయకరమైన జీవితానికి కావలసిన సంతోషాన్ని పోగొట్టుకుంటావు.

నీవు ఒక సంవత్సరం దీనికొరకు ప్రత్యేకించుకొని, మరియు కేవలం దేవుడు నిన్ను ప్రేమించనివ్వు ఇది నీ స్వంత శక్తి మీద, విశ్వాసాన్ని పొందాలని అనుకోకుండా ఏ పురుషుడైనా లేక ఏ స్త్రీయైనా దేవుని శక్తి, విశ్వాసం కలిగి ఉండాలి. నీ తండ్రి నిన్ను ప్రేమించునట్లుగా నీవు మెల్లగా నీ తండ్రి పైన ఆధారపడాలి. ఆయన నిన్ను ప్రేమించు వరకు నీవు ఆయనను తిరిగి ప్రేమించలేవు.

1 యోహాను 4:16లో "మన యెడల దేవునికి ఉన్న ప్రేమను (అర్థం చేసుకొనుట, గుర్తించుట, మనస్సాక్షిగా ఉండుట, గమనించుట, మరియు అనుభవ పూర్వంగా) మనమెరిగినవారమై దాని నమ్ముకొనియున్నాము; (అనుసరించుట, విశ్వాసంగా ఉండుట, ఆ విశ్వాసంపై ఆధారపడుట) దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు..."

నీవు ఉదయాన్నే లేచేటప్పుడు దేవుడు నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నాడో అనే విషయంపై కొంత సమయం గడిపావా? నీవు ఉదయాన్నే నిద్ర లేచేటప్పుడు నీకు ఏమీ చేయాలని అనిపించవచ్చును. కాని నీ నోరు ఉపయోగించుటలో నీ శరీరం బాగా పనిచేయడానికి నీలో ఉన్న ఆత్మను నిద్ర మేల్కొనడానికి నీవు పురికొల్పినట్లయితే నీవు ఆశ్చర్యకార్యాలు చేస్తావు.

కాబట్టి నీవు ఉదయాన్నే లేచి ఈ రీతిగా చెప్పాల్సిన అవసరం ఉంది. "ఓ తండ్రీ, నీవు నన్ను అమితంగా ప్రేమిస్తున్నందుకు నీకు వందనములు చెల్లిస్తున్నాను." యేసును నా కొరకు చనిపోవుటకు పంపినందుకు నీకు వందనములు. తండ్రీ పరిశుద్ధాత్మ శక్తితో నా అంతరంగాన్ని ఆవరించినందుకు నీకు వందనములు. నా అంతరంగములో పునరుత్థానము యొక్క శక్తితో నింపినందుకు నీకు వందనములు. ప్రభువా నేనీ రోజు ఎక్కడకు వెళ్ళినా, నేను దీవింపబడునట్లు చేస్తున్నందుకు వందనములు. దేవా ఇక్కడే, నా చిన్న గృహము

నందే నన్ను ప్రేమించుచున్నావు. నేను నీకు ప్రత్యేకమైన బిడ్డగా ఉన్నాను. నేను నీ కనుపాపగా ఉన్నాను. నీవు నన్ను ప్రేమించుచున్నావు.

నీ అంతరాత్మలో దేవుని ప్రేమ నిన్ను ఆవరించునట్లుగా, ఆ ప్రేమలో నీవు ముంచబడునట్లుగా నీవు తెలుసుకో, ఈ విషయాన్ని గూర్చి నీలో నీవే మాట్లాడుకో, బైబిలు గ్రంథంలో దేవుడు నిన్ను తన అరచేతుల మీద చెక్కి ఉన్నాడనే దృశ్యాన్ని కనబరుస్తుంది. (యెషయా 49:16) నేనును ఆయన అక్కడ నుండి ఈ విధంగా చెప్పడం చూడగలను, ఆమెను చూడండి "ఆమె అందంగా లేదా? ఆమెను నేను ఎక్కువగా ప్రేమిస్తున్నాను. నా పిల్లలను చూడండి. వాళ్ళు నా చేతులలోనే ఉన్నారు." ఆయన నిన్ను కలిగి ఉంటూ నిన్ను ప్రేమిస్తున్నానని నీతో సహవాసం చేయాలని ఆకాంక్షిస్తూ, ఇది నీకు గుర్తుచేస్తున్నాడు.

దేవుని ఎదుట నీవు కృతజ్ఞతగలవానిగా ఉంటూ, సత్సంబంధాలు పెంపొందించుకోవాలి. కొన్ని సమయాల్లో నీ ప్రార్థనా జీవితంలో ఆయన ఎదుట నేలపడి దేవుడు నిన్ను రక్షించినందుకు ఆయనకు వందనములు చెల్లించాలి. దేవుని వద్దకు తిరిగి వచ్చి ఆయనను ప్రేమించు. 1 యోహాను 4:16,17 చదువండి. దేవుడు చెప్పేదేమంటే,

"మన యెడల దేవునికి ఉన్న ప్రేమను మనమెరిగిన వారమై దాని నమ్ముకొని యున్నాము; దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమ యందు నిలిచి యుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వాని యందు నిలిచి యున్నాడు!" తీర్పుదినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన ప్రేమ (ఐక్యతగా, ఆయనతో కలిసి ఉండుట) మనలో పరిపూర్ణము చేయబడియున్నది; ఏలయనగా ఆయన ఎట్టివాడైయున్నాడో మనముకూడా ఈ లోకములో అట్టివారమై యున్నాము.

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీకు తెలిసినప్పుడు అది నీలో దేవునిపై గొప్ప విశ్వాసాన్ని, ఆయనకు నీ పై ఉన్న నమ్మకాన్ని పెంపొందిస్తుంది.

నీవు దేవుని ప్రేమలో ఉండగలిగినట్లయితే అది నీకు అన్ని రకాలైన దీవెనలు, అనగా గొప్ప విశ్వాస జీవితం, పాపం మీద జయం, స్వస్థత, అభివృద్ధి, సంతోషమనేది అన్నీ నీకు వస్తాయి. నీ జీవితంలో దేవుని ప్రేమను నిలిచి ఉండనిస్తే ఇవన్నీ నీకు లభిస్తాయి. అనేక సమయాల్లో మనము అలాగే ఉంటూ "మంచిదే నేను దేవునిని ప్రేమించాల్సి వచ్చింది" అని తలంచుతూ ఉంటాము. నేను నమ్మేదేమంటే మొదటిగా దేవుడు నిన్ను ప్రేమించేటట్లుగా నీవు ప్రవర్తించు. దేవుడు నిన్ను ప్రేమించే వరకు నీవు దేవుని ప్రేమిస్తున్నావని చెప్పినట్లైతే నేను నమ్మను.

దేవునితో నీవు సహవాసంలో ఉండాలి. నీ అవసరం కొలది తప్పకుండా నీవు దేవుని సహవాసంలో ఉండాలని చెప్పుచున్నాను. అయితే దాన్ని నీవు ఎలా చేయగలవు? దేవుడు తన సహవాసంలో ఉండమని నాతో చెప్పినప్పుడు నేను నా పరుపు మీదికెల్లి దానిపై కూర్చుని ఈ రీతిగా అంటాను "దేవా, నన్ను ఇప్పుడు ఏమి చేయమంటావు?" ఇది వాస్తవమే. ఆ సమయంలో, దేవునితో ఎలా సహవాసం చేయాలో నాకు తెలియదు. ఎందుకంటే అప్పటివరకు దేవుడెంతగా నన్ను ప్రేమిస్తున్నాడని నాకు తెలియదు.

ప్రజలు నిన్ను ప్రేమిస్తున్నారనేది నీకు తెలియకుండా, వారిని నీవు ఎలా ప్రేమించగలవు? కొనియాడగలవు, నీ అభిప్రాయాలు వారికి ఎలా తెలియపరుస్తావు? నిన్ను నీవు తెలివి తక్కువ వాడిగా చేసుకుంటావేమోనని నీవు భయపడవచ్చు. నిన్ను ఎరిగిన వారంతా నిన్ను ప్రేమిస్తున్నారని, నిన్ను అంగీకరిస్తారని నీకు తెలిసినప్పుడు నీకు ఎంతో ఆదరణగా ఉంటుంది. నేను నా భర్తతో చెప్పేది లేక చేసేవి మరి ఇతరులెవ్వరితోను చేయలేను. ఎందుకంటే

అతను నన్ను ప్రేమిస్తున్నాడు గనుక. అలానే మనము దేవునితో కూడా ఉండగలము.

కాబట్టి అడుగు ముందుకు వేసి ప్రారంభించు. దేవునికి నీవు అవకాశం ఇచ్చినట్లయితే ఆయనతో ఎలా సహవాసం చేయాలో నీకు నేర్పుతాడు. ఈ ప్రశ్న ఇప్పుడే నీకు వేసుకో. దేవునితో నేను సరిగ్గా ఉంటున్నానా?

# 4

# ప్రేమ, నమ్మకము మరియు విశ్వాసము

"యేసుక్రీస్తు నందుండువారికి (మనం వున్నట్లయితే) సున్నతి పొందుటయందేమియులేదు, పొందక పోవుటయందేమియు లేదు, గాని ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును".

– గలతీయులకు 5:6

చాలామంది విశ్వాసం కలిగి ఉండాలని వారికున్న సమయాన్నంతా వ్యయ పరుస్తుంటారు. విశ్వాస జీవితం లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యమని మనకు తెలుసు (హెబ్రీ. 11:6). కాబట్టి మన విశ్వాసాన్ని బలపర్చుకోవడం కోసం మనమెంతో పనిచేస్తూ మరియు కష్టపడతాము. కాని విశ్వాసము అనేది మన హృదయానికి సంబంధించినది. ఇది దేవునితో మనకున్న సత్సంబంధం, ప్రేమఃపూరిత సహవాసం వలన సంపాదించగలము. విశ్వాసాన్ని గూర్చి మీకు బోధించలేను గాని, విశ్వాసమనేది పొందాలంటే కొన్ని సూత్రాలు మీకు బోధించి, దానిని సంపాదించడానికి ఆసక్తి

గలిగేలా చేసి, దాన్ని పొందే అవకాశం కలిగిస్తాను. ఇది దేవుడు మనకు బయలపరుచుట ద్వారానే వస్తుంది.

నీవు విశ్వాసాన్ని కలిగి ఉండడానికి, దేవునిని నీవు సంతోషపరచడానికి కష్టాలతో కూడుకున్న ప్రయత్నాలేవీ చేయకుండానే, నీకున్న సమయమంతా చేసే పనులన్నింటిలో దేవునిని ప్రేమిస్తూనే గడుపు. నీవు రోజంతా దేవునిని ప్రేమిస్తూ, ఆయనచేత ప్రేమింపబడుతూ గడుపు.

2 కొరింథీ. 5:7లో – "గనుక ఈ దేహములలో నివసించుచున్నంత కాలము (మన జీవితాలను గడుపుతూ, మన నమ్మకాలను బట్టి మనలను నిర్దేశిస్తూ, దేవునితో మనకున్న సత్సంబంధాలను, పనులను గౌరవిస్తూ, మన విశ్వాసాలలో పరిశుద్ధ పరితాపములతో మనం నడవాలి) ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగి యుండియు, ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము!"

ఒకసారి బైబిలు గ్రంథంలో నేనా వాక్యము చదువుతున్నప్పుడు, దేవుడు నా హృదయంతో కొన్ని శక్తివంతమైన విషయములను మాట్లాడినాడు. నేను విశ్వాసంతో జీవించడానికి ప్రయత్నిస్తున్నాను. నా జీవితంలో ప్రతి చిన్న విషయంలోను విశ్వాసం ద్వారానే జీవించాలని కోరుకుంటున్నాను. 2 కొరింథీ. 5:7లో "ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగి యుండియు, ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము".

మరొకమాటలో చెప్పాలంటే నేను దేనిమీదైతే దేవుని సహవాసంలో నివసిస్తున్నానని నమ్ముచున్నానో, నాకున్న విశ్వాసాన్ని బట్టి దాని మీదే దేవునితో నడవాలని అనుకుంటున్నాను. నీకిది అర్థం అయిందా? ఎవరైతే తనకుతాను మంచివాడిని కాదని నమ్ముతాడో, వాడు విశ్వాసజీవితంలో నడవడం మరచిపోతాడు. ఒకడు నేను మట్టిలో పురుగును, దేవుడు నన్నెందుకు ప్రేమిస్తాడని

అనుకుంటాడో అలాంటి వాడు విశ్వాస జీవితంలో నడువలేడు. చాలామంది విశ్వాస జీవితంలో నడవాలనుకుంటారు. కాని అనేక విషయాలు వారి హృదయంలో ఉండుట వలన వారలా చేయలేకపోతున్నారు.

గలతీ. 5:6లో, ప్రేమనేది విశ్వాసమూలంగా పనిచేస్తుందని చెప్పుచున్నది. దేవుడు దీన్ని నా హృదయంలో పెట్టాడు. ప్రతివాడు ఆలోచించేదేమంటే బైబిలులో ఉన్న అర్థం, ఒకడు ఇతరులను ప్రేమించలేకపోతే అతనికున్న విశ్వాసము కార్యశూన్యమవుతుంది. దాని అసలు అర్థం అదికాదు. దాని అసలు అర్థం నేను ఎంతగా ప్రేమిస్తున్నానో, అవతలి వాళ్ళు తెలుసుకోలేకపోతే, వారి విశ్వాసం కార్యశూన్యమవుతుంది. ప్రేమలేనిదే విశ్వాసం పనిచేయదు. కాని ఇతరులను ప్రేమించడం, నీ శక్తి సామర్థ్యాల మీద ఆధారపడి లేదు. ఇది సర్వశక్తిమంతుడైన దేవుడు నిన్ను ప్రేమించడానికి నీవు అవకాశం ఇచ్చుట ద్వారానే నీవు అర్థం చేసుకోగలవు.

దీనిలో పెద్ద తారతమ్యం ఉంది. దేవుని యందు నమ్మిక కలిగి ఉండడం, విశ్వాసంలో జీవించడం, ప్రతి విషయంలోను దేవునిపై ఆధారపడే దాన్ని బట్టి ఉంటుంది. ప్రతి విషయంలోను విశ్వాసమనేది ఉండాలి. ఒకడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకోలేకపోయినట్లైయితే, అతనితో నీవు ప్రేమగా ఉండలేవు. దాన్ని నీవు మర్చిపోతావు. అలానే దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకోలేకపోయినట్లైయితే, నీవు దేవునిని అసలు ప్రేమించలేవు.

నిన్ను దేవుడు ఎంతగా ప్రేమిస్తున్నాడనేది నీవు తెలుసుకోగలిగితే నీవు స్వస్థత పొందడానికి కష్టపడాల్సిన పని ఉండదు. నీ యొక్క ఆర్థిక అవసరాలు తీర్చబడడానికి నీవు పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు.

దాన్ని నీవు పొందలేక పోవడానికి కారణమేమంటే నిజంగా దేవుడు నీకది

చేస్తాడనే పూర్తి విశ్వాసం నీకు లేకపోవడమే. నేను దాన్ని నమ్మాలనుకుంటున్నాను, కాని దాన్ని నేను నమ్మగలనా అని నీవు చెప్పవచ్చు?

నీలో దేవుని ప్రేమ ఉన్నది, దాన్ని ప్రభువు నీకు చూపించేటప్పుడు అది ఉన్నట్లుగా నీవు గుర్తించాలి. బైబిలులో "ఆయనే మొదట మనలను ప్రేమించెను, గనుక మనము ప్రేమింపబద్ధులమైయున్నాము" (1 యోహాను 4:19) అని చెప్పుచున్నది దేవుడే మనలను మొదట ప్రేమించాడనే నిజాన్ని నీవు నమ్మకపోతే, నీవు దేవునిని ప్రేమించుట అసాధ్యము.

ఇది నీ హృదయాంతరంగంలో, అక్కడ ఉన్నది. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు! మీరు దేవునికి ప్రశస్తమైన వారు! అందమైన వారు! ప్రత్యేకమైన వారు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. దేవుడు ప్రేమించినంతగా *ప్రపంచంలో ఏ వ్యక్తి* నిన్ను ప్రేమించలేదు.

దేవుడు తప్ప ఇతరులు నీకవసరం లేదు. కాని దేవుడు నీ జీవితంలో ఇతరులను ఇస్తాడు. వాస్తవమేమంటే ఎవరు నీకు లేకపోయినా, దేవుడు నీవు ఉన్నప్పుడు, నీవు దేవుని నుండి ప్రశస్తమైన ప్రేమను పొందగలవు. దేవుడే నీకు శ్రేష్టమైన స్నేహితునిగా ఉంటాడు. నీకు ఎవరు లేకపోయినట్లయితే దేవుడే నీకు జతగా ఉంటాడు. నీకు ఎవరూ లేనప్పుడు దేవుడే నీకు తల్లిగా లేక తండ్రిగా ఉంటాడు.

దేవుడు అంతగా నిన్ను ప్రేమిస్తున్నాడు. ప్రతి విషయంలోను నీవు ఆయనను నమ్మాలి. ఆయన నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాడు, అలానే నీవు కూడా ఉండాలని కోరుకుంటున్నాడు. నీవలా ఉండాలని దేవుడు కోరుకునే విషయం నీకు తెలిసేంతవరకు పూర్తిగా ఆ ప్రేమను పొందలేవు. నీ విశ్వాసం పనిచేయదు.

దేవుడు ప్రేమించునట్లుగా నీ విశ్వాసక్రియలు ఉండాలి. నీకున్న సామర్థ్యాన్ని బట్టి నేను బయటికి వెళ్లి ఇతరులను నేనలా ప్రేమిస్తానంటే కుదరదు. ముందుగా దేవుని నిన్ను ప్రేమించనివ్వండి. బయటకెళ్ళి రోజంతా ఈ రీతిగా దేవునితో చెప్పండి "ఓ దేవా! నన్ను ప్రేమిస్తున్నావని నాకు తెలుసు, హల్లెలూయా! తండ్రీ, నిన్ను నేను స్తుతిస్తున్నాను. నీ నామము ఘనపరుస్తున్నాను".

స్మిత్ విగిల్స్ వర్త్ అనే ఆయన దేవుని గొప్ప అపోస్తలుడు. ఆయన ఎప్పుడు ప్రార్థనలో గడుపుతు ఉండేవాడు. కొందరు ఆయననడిగారు. దానికి ఆయన వారితో "నేను ముప్పయి నిముషాలకు మించి సాధారణంగా ప్రార్థించను. కాని ప్రతి ముప్పయి నిముషాలు ప్రార్థన లేకుండా నా జీవితం గడిచిపోదు. పదిహేను నిమిషాల నాప్రార్థనలో దేవుని వర్తమానం నాకు అందకపోయినట్లయితే, నేను పశ్చాత్తాప పడతానని చెప్పాడు."

మనం తప్పుదారిలో దేవుని నుండి పొందాలని చూస్తాము. నీ పనులద్వారా అది జరుగునట్లు నీవు చేయలేవు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు గనుక నిన్ను దీవిస్తున్నాడు. ఆయన ఏ రీతిగా మనకు అన్ని ఇస్తున్నాడో, అదే రీతిగా విముక్తి దయచేస్తాడు.

నీవు ఒక కుటుంబములో సభ్యునిగా ఉన్నా, మరి దేనిలో ఉన్నా, నీ కార్యముల ద్వారా నీ కుటుంబ సభ్యులు రక్షింపబడరు. నీవు ఆయన కుటుంబములో సభ్యుడవైతే, నీవు ఆయనను ప్రేమించడానికి సిద్ధపడతావు. నీ మాటలద్వారా లేక నీ కల్పనా చాతుర్యంతో కాకుండా నీవు ఇతరులను ప్రేమించినట్లయితే వారిని యేసు నొద్దకు తీసుకురాగలవని బైబిలు చెప్పుచున్నది. దేవుని యొక్క శక్తి క్రీస్తు ప్రేమ ద్వారానే మీ కుటుంబాన్ని ఆయన యొద్దకు తీసుకు వస్తుంది. దేవుడు నిన్ను ముందుగా ప్రేమించే అవకాశం నీవు ఇవ్వకుండా, నీవు ఇతరులను ప్రేమించలేవు.

ఎఫెసీయులకు 2:8లో "దేవుని ఉచిత కృపావరము (మనలో గొప్పదనం చూడని దేవుని ప్రేమ) ద్వారానే మనము రక్షింపబడ్డాము", నీవు రక్షింపబడడానికి నీవేమి చేయనక్కరలేదని, నీవు గ్రహించితివా? మనలో చాలామంది యేసు మనలను రక్షించే రోజున చెడిపోయిన బ్రతుకును కలిగియున్నాము. కాని అది మన మంచి పనుల వలనగాని, మనం మంచి పనులు చేయగల సామర్థ్యం మీదగాని ఆధారపడి లేదు. ఇది ఒకే విషయం మీద ఆధారపడి ఉన్నది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు వాడు నశింపక నిత్యజీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).

కృప అనేది కూడ దేవుడు నీ జీవితములో అన్ని అవసరాలు తీర్చడానికి తనకున్న శక్తి సామర్థ్యాలను బట్టి ఇష్టపడుతున్నాడని అర్థం చేసుకోవాలి. ఆయన కృప ద్వారా, నీ విశ్వాసము ద్వారా నీకు రక్షణ దేవుడు ఎలా ఇవ్వగలడో, అలాగే ఆయన ప్రేమ చేత, నీకున్న విశ్వాసాన్ని బట్టి నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్మికకలిగి ఉండాలి. ఆయనే నీకు సమకూర్చువాడనే విశ్వాసం నీకు దయచేయును.

రక్షణ కొరకు ఆయన మీలో విశ్వాసమును ప్రసాదించినట్లయితే మిమ్ములను సమస్త పాపములనుండి రక్షించుటకు అది సరిపోతుంది, మీ జీవితమంతటిలో మిగిలిన మీ అంతర్గత అవసరతలన్నింటిని ఆ విశ్వాసమే తీరుస్తుంది. దేవుని నిన్ను ప్రేమిస్తున్నాడని మీరు విశ్వసించిన్లయితే మరియు మీరు దానిని తెలుసుకొనుట ప్రారంభించినట్లయితే మీరు ఇప్పుడు ఆయనను నిజముగా నమ్ముట ప్రారంభిస్తారు. దేవుని మాటలోని నమ్మకత్వమును మీరు ఒప్పుకొనుటను ప్రారంభిస్తారు. ఆయన మిమ్ములను ప్రేమిస్తున్నాడు గనుక ఆయన మీతో అబద్ధమాడడని మీరు తప్పక తెలుసుకుంటారు.

ఆంప్లిఫైడ్ బైబిలు ప్రకారం “విశ్వాసం” అంటే “నీ మానవ వ్యక్తిత్వం సంపూర్తిగా దేవునిపై ఆధారపడడమేనని” చెప్పుచున్నది. సంపూర్ణమైన విశ్వాసం కలిగి, ఆయన శక్తి యందు, జ్ఞానమందు, మంచి యందు నమ్మకం ఉంచాలి (కొలస్సయులకు 1:4). దేవుడు నిన్ను ప్రేమించడానికి నీవు అనుమతించి నట్లైయితే, ఆయనను ఎలా ప్రేమించాలో మరియు ఆధారపడాలో నీవు తెలుసుకుంటావు. ఆయన్ను విశ్వసిస్తావు, నీలో ఆయనపై గట్టి విశ్వాసం ఉంటుంది.

# 5

# భయం నుండి విముక్తి

"ప్రేమలో భయముండదు (భయమనేది ఉండదు). అంతే కాదు; పరిపూర్ణ ప్రేమ భయమును (సంపూర్ణమైన లోపము లేని) వెళ్ళగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు. (పరిపూర్ణముగా ప్రేమ యందు ఎదిగిన వాడు కాదు)."

– 1 యోహాను 4:18

మామూలుగా మంచి విశ్వాసముతోను, దేవుడు ప్రేమిస్తున్నాడనే నమ్మకంతోను ఆయనలో ముందుకు పోతాము. అలాంటప్పుడు మనకు తెలియకుండానే మనపై ఏదో దాడి చేస్తుంది.

మనకు సంభవించే చెడ్డ విషయాలు, కొన్ని కొన్ని పరిస్థితులు మనకున్న విశ్వాసాన్ని దోచేస్తాయి. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసు కోవడానికేమీ శ్రమపడనక్కరలేదు. పరిస్థితులు నిన్నలా చేస్తాయి కాని దేవుడలాంటి వాడుకాదు.

సాతాను నిన్ను భయపెట్టి, తప్పులు చూపించి, నిన్ను విమోచించిన దేవుని ప్రేమ నుండి విడదీయాలని నీ వద్దకు వస్తాడు. "మంచిదే! దీని సంగతేమిటి" అంటూ "దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనుకుంటున్నావా? అలాంటప్పుడు చెడ్డ విషయాలు నీకెందుకు జరుగుతున్నట్లు? నీవేదో భయంకరమైన పని చేసి ఉంటావు. దేవుడు వాస్తవంగా కావాలనీ అలాచేశాడు" అని చెప్తుతుంది.

అప్పుడు దేవునిపై నీకున్న నమ్మకం కోల్పోతావు. నీకు దేవునిపై నమ్మకం లేదు కాబట్టి దేవుడు నీకు సహాయం చేయలేడు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకోలేకపోతే నీవు దేవునికి నమ్మకంగా, పూర్తి విశ్వాసం గలవాడిగా ఉండలేవు. నీవు సైతానుడు ఇచ్చే భయాన్ని. దండనను తీసుకుంటె, నిన్ను దేవుడెలా ప్రేమిస్తున్నాడో నీకు అర్థం కాదు.

మొదటి యోహాను పత్రిక 4:18లో శక్తివంతమైన మాట ఏమంటే పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును; ఈ వాక్యముపై నేను అనేకసార్లు ధ్యానించి, దానిలో ఉన్న విషయాన్ని గ్రహించాలనుకుంటున్నప్పుడు, ఆఖరిగా దేవుడు ఒక రోజున దానిని నా ఆత్మలో పెట్టాడు. పరిపూర్ణమైన ప్రేమ భయాన్ని వెళ్ళగొట్టును; ఆ పరిపూర్ణ ప్రేమ దేవుడై యున్నాడు. ఆ ప్రేమ నీ ఎడల ఎంత పరిపూర్ణంగా ఉన్నదో తెలుసుకున్నప్పుడు, ఈ సృష్టిలో ఏది నిన్ను భయపెట్టలేదు. దేవుని ప్రేమ వ్యక్తిగతంగా నీవు తెలిసికొన్నప్పుడు నీవు భయపడాల్సిన అవసరమే ఉండదు.

నీవు దేవుని ప్రేమను తెలుసుకున్నట్లయితే నీవు భయపడాల్సిన పని లేదు. దేవునిపై నీవు ఆధారపడితే నీవు ఓడిపోయే ప్రసక్తే ఉండదు. నీ మీద నీవు ఆధారపడేదొక్కటే నిన్ను ఓడిపోయేలా చేస్తుంది. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకుంటే, నీకు ఓడిపోతాననే భయం ఉండదు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు గ్రహించనట్లయితే, తిరస్కారమనే భయం నీకు ఉండదు.

దేవుని యొక్క గొప్ప ప్రేమ ప్రతి విషయంలోను నిన్ను కాపాడుతుంది. నిన్ను రక్షించి నీకు విడుదల కలుగుచేసిన దేవుడు, నీకు దండన విధిస్తాడని నీవు ఆలోచిస్తున్నావా? సాతానుడే దండన ఇచ్చేవాడు. నీ జీవితంలో చేసిన పాపాలను దేవుడు నిన్ను ఒప్పించినా, దాని నుండి బయటపడే మార్గం నీకు చూపిస్తాడు, సాతాను నీకు దండన విధించి, నీకు దీని నుండి తప్పించుకునే మార్గం లేదని చెబుతాడు.

బైబిలు గ్రంథంలో చెప్పబడిన మాట: "ప్రేమలో భయముండదు. (భయమనేది ఉండదు). అంతే కాదు పరిపూర్ణ ప్రేమ (సంపూర్తిగా, పరిపూర్ణంగా) భయమును వెళ్ళగొట్టును. భయము దండనతో కూడినది; (కాబట్టి) భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడిన వాడుకాడు." (ఇంకా పరిపూర్ణ ప్రేమలో ఎదుగుదల లేని వాడు) 1 యోహాను 4:18.

చాలామంది బైబిలులోని అర్థాన్ని గూర్చి ఏమాలోచిస్తారంటె – మీరు నన్ను సంపూర్తిగా ప్రేమించినట్లయితే, నా గురించి మీకు భయం ఉండదు. మీరు మరొకరిని సంపూర్తిగా ప్రేమిస్తే భయమనేది నీలో నుండి పోతుంది. కానీ దీని అర్థం అది కాదు.

దీని అర్థం నిన్ను ప్రేమించడానికి నీవు దేవునికి అవకాశం ఇస్తే అప్పుడు నీకు భయమనేది ఉండదు. నీ జీవితంలో భయం లేకుండా ఉండాలంటే, దేవుని ప్రేమ నీలో ఉండునట్లు చూచుకోవాలి. *దేవుని మీద నీకు విశ్వాసం ఉన్నట్లయితే, ఇప్పుడే దేవుని ప్రేమను నీవు పొందగలవు.* ఇలా నీవు ముందుకు పోవాలి. విశ్వాసంతో నీవు దేవుని యొద్దకు వెళ్ళినట్లయితే, దేవుని నుండి సంపూర్తి ప్రేమను నీవు పొందగలవు.

దేవుడు నాలో భయాన్ని పోగొట్టి, తన ప్రేమను నాలో తెలియపర్చిన వెంటనే, దాన్ని నేను ఆచరణలో పెట్టాను. నా కారుకున్న వార్తలు పంపే యంత్రము

చెడిపోయినప్పుడు, కారుకు కొంత నష్టం కలిగింది. క్రొత్తది పెట్టుకోవాలంటే నాలుగైదు వందల డాలర్ల ఖర్చవుతుంది. ఆ యంత్రము పూర్తిగా చెడిపోయింది. నా దగ్గర అంత డబ్బు లేదు కాబట్టి అలానే నెమ్మదిగా కారు నడుపుతు వెళ్ళాము.

దేవుడు ఆ రోజు ఉదయం నాతో చెప్పినదేమంటే "జాయిస్, నీవు నన్ను ప్రేమిస్తూ రోజంతా ఉండు. నేను నిన్ను ప్రేమించునట్లుగా నీవు ప్రవర్తించు. ఇంతకు మించి నీవు చేయవలసిందేమి లేదు. నీవేమి ఒక్క గొప్ప విశ్వాసిగా ఉండనక్కరలేదు. నీవు చేయవలసినదంతా నన్ను ప్రేమిస్తూ తిరుగుతూ ఉండు. నేను నిన్ను ప్రేమించేలా నడుచుకో. ఈ సమయమంతా అలాగే ఉండు. నేను నిన్ను ప్రేమించునట్లుగా ఉండు".

కాబట్టి నాకున్న పరిశుద్ధ విశ్వాసంలో నా జీవితాన్ని కట్టుకుంటు, పాటలు పాడుకుంటు, దేవునిపై పాటలు కడుతు, సంతోషంగా ఆ సమయాన్ని గడుపుతూ తిరుగుతూ ఉన్నాను. నా భర్త గ్యారేజి నుండి తిరిగి వస్తున్న శబ్దం విన్నాను. అతను 45 నిమిషాలకు ముందే తన పనికి వెళ్ళాడు! అతను తలుపు తీసి అన్నాడు "మొదట గేరు వేసి కారును నేనెప్పుడు తీయలేదు. మనం దీన్ని లోపల పెడదాం".

నేను తలుపులు మూసి నవ్వడం ప్రారంభించాను. నేను ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకోలేదు. నేను బయటకి వచ్చాను. నా ఆత్మలో నేను పైకి లేచాను. ఎందుకంటే ఆయన ప్రేమ ఉదయం నుండి నాతోవున్నది. అది నాలో పనిచేసినప్పుడు నేను నవ్వగలిగాను. దేవుడు నిన్ను ప్రేమించినట్లుగా చేయడం ద్వారా నీలో ఉన్న విశ్వాసం బయటకు రావడానికి తలుపులు తీసినట్లవుతుంది. నేను తిరిగి నవ్వడం ప్రారంభించాను. విశ్వాసమనగా అదే.

అబ్రాహాము విశ్వాసం కలిగిన నవ్వు నవ్వాడు. దేవుడు అబ్రాహాము వద్దకు వచ్చి నీకు కుమారుడు కలుగునని చెప్పినప్పుడు, అబ్రాహాము వెనుకకు తిరిగి నవ్వాడు "దేవునికి మహిమ కలుగును గాక! నేను నమ్ముతున్నానన్నాడు" అదే

సమయంలో శారా సందేహంగాను అపనమ్మకంగాను నవ్వింది. దేవుడు ఆమె చేసిన తప్పును దిద్దాడు కాని అబ్రాహాము జోలికి రాలేదు. దేవుడు అబ్రాహామును నవ్వవద్దనలేదు. ఎందుకంటే ఆయన నవ్వు విశ్వాసంతో కూడుకొన్నది.

సాతాను నీకు వ్యతిరేకంగా వచ్చి నీతో తెలివితక్కువ పనులు, పరిహసించే పనులు చేయించాలని చూస్తుంది. నీ దేవుని నీవు ఎరుగుదువు గనుక సాతాను నిన్ను భయపెట్టలేడు. కాబట్టి నీవు విశ్వాసంగల నవ్వు నవ్వగలవు. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీకు తెలుసు కాబట్టి అలానే నీకు చేయగలడు.

నా పరివర్తించడం గురించి నేను నవ్వుతున్నప్పుడు. దేవుడు నెమ్మదిగా, చిన్న శబ్దంతో నాహృదయంతో మాట్లాడినాడు. ఆ మాటలు ఎంతో శక్తివంతమైనవి. నాతో మూడుసార్లు ఇదే రీతిగా చెప్పాడు "నీవు ఈ రీతిగా నాతో ఉండగలిగితే, జాయిస్, నిన్ను నేనెప్పుడు నిరుత్సాహపర్చను". ఆ శబ్దం మా ఇంటిలోని వాతావరణం నుండి వచ్చినట్లుంది. "నేనెప్పుడు నిన్ను నిరుత్సాహపర్చను, నేనెప్పుడు నిన్ను నిరుత్సాహపర్చను" అని దేవుడు చెప్పాడు.

నీవు దేవునిపై ఆధారపడి, దేవుడు నిన్ను ప్రేమించునట్లుగా నీవు ఉండగలిగితే, విశ్వాసాన్ని గూర్చిచేసే ప్రయత్నాలన్నీ నీవు మర్చిపోవచ్చు. దేవుడు నిన్ను ప్రేమించునట్లుగా నీవు ఉంటూ, నీవు దేవునిని ప్రేమించే వానిగా ఉన్నట్లయితే, అంతా దేవుడే నీ ఎడల చూచుకుంటాడు. దేవుని ప్రేమ నీ హృదయంలో ఎదిగి, నీలో ఉన్న భయాన్నంతటిని పోగొడుతుంది.

# 6

# ప్రేమ ఇతరులను చేరాలి

"దేవుని ప్రేమించువాడు తన సహోదరుని కూడ (విశ్వాసిని) ప్రేమింపవలెనను ఆజ్ఞను (దోషారోపణలు, ఉత్తర్వులు, శాసనాలు) మనమాయనవలన పొందియున్నాము".

— 1 యోహాను 4:21

నీవు దేవునికి ప్రత్యేకమైన బిడ్డవు. ఈ విషయం ద్వితీ.కా. 7:6లో దేవుడే చెప్పాడు. నీవు ఆ రీతిగా పనిచేయగలిగితే, నీవు లోకాన్ని మార్చడం ప్రారంభించినట్లే. నీవు సూపర్ మార్కెట్‌కి వెళ్ళినపుడు నీవు నవ్వు ముఖంతో సరుకులు వేసికొనే చిన్న తోపుడు బండిని తీసుకొని ఈ రీతిగా చెప్పు "నేను ఏది ముట్టుకుంటానో అది దీవింపబడును. హల్లెలూయా! ఈ సూపర్ మార్కెట్‌లో ఉన్నవన్నీ ఈరోజు నా కొరకు ఆశీర్వదించబడ్డాయి. దేవునికి మహిమ!" ఈల వేసుకుంటు స్టోర్‌లో తిరుగు. పాటలు పాడు. ఆ రోజు నీవెక్కడకు వెళ్లినా ప్రత్యేకంగా ఉండు.

మనమెంతో దేవునికి ప్రత్యేకమైన వారమని, దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని పని మొదలుపెడితే, మనము ప్రపంచాన్ని యేసు కొరకు జయించగలము.

ప్రేమ అనేది అడవిలో మంటల్లా వ్యాపిస్తాయి. నీవు ప్రతిచోటకు వెళ్ళి నేను క్రైస్తవుడినని చెప్పుకుంటూ, ప్రతి వాని మీద కోపంగా కేకలు పెడితే దీనివలన మంచేమి జరుగదు. నేను క్రైస్తవుడను, నేను క్రైస్తవుడనని నీవు చెప్పవచ్చు. కాని నీ కారును దాటి ఎవరైనా కట్ కొట్టి వారి కారును ముందుకు పోనిస్తే నీవు "ఒరేయ్, పనికిమాలినవాడా! నా దారిలో నుండి తొలగిపో. నేను చర్చికి వెళ్ళాలని నీకు తెలియదా? నా సమావేశమునకు ఆలస్యం అవుతుంది!" నీవొక బుద్ధిలేని వాడవు' అని అరుస్తావు.

ఈ రకమైన వాటిని కొన్ని సందర్భాలలో మనం చేస్తాము. నీవు జయాన్ని సంపాదించడానికి సిద్ధంగా ఉన్నావా? ఆత్మీయతలో మనం గమ్యం చేరగలిగి, జయాన్ని పొందడానికి నీవు వచ్చినట్లయితే, మనమిలా చెప్పగలము "సాతానా! నీవు నన్ను అబద్ధాలతోను, భయంతోను చాలా కాలం నా జీవితాన్ని నడిపించావు. నేనొక ప్రత్యేకమైన వ్యక్తిని. యేసుక్రీస్తునందు నాకు జయం కలుగబోతూ ఉన్నది. ఎందుకంటే దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు. సాతానా! నీవు చేయగలిగేది ఏమీ లేదు."

నీలో ఉన్న దేవుని ప్రేమ భయం నుండి నీకు విడుదల కలిగిస్తుంది మరియు నీవు ప్రేమతో ఇతరులను చేరడానికి భయపడాల్సిన పనిలేదు. యేసు తన తండ్రి వద్దకు వెళ్ళాడు. కాబట్టి తండ్రియైన దేవుడు మనద్వారా గొప్ప కార్యమును చేయిస్తాడనే నమ్మకం మనకు ఉండాలి దేవుడు నిన్ను ఉపయోగించుకుంటాడని నీవు నిజంగా నమ్ముచున్నావా? ఏదైతే దేవుడు చేయగలడని నీవు నమ్ముచున్నావో, దాన్ని తప్పకుండా నీకిస్తాడు. నీవు ముందు అడుగువేయడానికి భయపడనవసరం లేదు.

మీకు నేను చెప్పలేదు గాని నేను నా విశ్వాసమనే కొండ శిఖరపు అంచున నిల్చున్నాను. భయపడుతూ నేను అంచున అలా నిలబడినప్పుడు దేవుడు నాతో

మాట్లాడాడు "జాయిస్, రమ్ము. నేను నీ ద్వారా గొప్ప కార్యాలు చేస్తాను. నా దగ్గరకు రమ్ము". ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నుండి బయటకు రాగలిగాను. దేవుడు నాకు తిరిగి ఒక్కసారి కూడ ఇలాంటి పరిస్థితుల్లో పడనివ్వలేదు.

నేను బయటికి వెళ్లుటకు మరియు పతనమగుటను బట్టి చింతించుటలేదు ఎందుకో తెలుసా? ఎందుకనగా దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడని నాకు తెలియును. ఆయన నన్ను ఎరిగియున్నాడు మరియు నేను ఆయనను ప్రేమిస్తున్నానని ఆయనకు తెలియును మరియు ఆయన కృపద్వారా నేను నా జీవితమును ఆయన కొరకు అర్పించియున్నాను. మీరు దీనిని చేసి మరియు మీరు దేవునిని ప్రేమించియున్నట్లయితే ఆయన నిన్ను ప్రేమించును మరియు ఈ సృష్టిలో ఏదియు మీరు జయించలేనిదైయుండదు.

"క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడినది ఏమనగా — నిన్నుబట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము.

అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను." (రోమా 8:35-39).

దేవుడు ఎంతగానో నీవు స్వతంత్రుడవుగా ఉండాలని కోరుతున్నాడనేది నీవు ఊహించలేవు. నీవు సంతోషంగా లేనప్పుడు దేవుడు బాధపడతాడు. కొన్ని

సందర్భాలలో నీవు లేచిన దగ్గర నుండి రోజంతా మనసులో ఏదో బాధతోనే ఉంటావు. నేను ఏ రోజును గురించి మాట్లాడుతున్నానో నీకు తెలుసా? ఆ రోజున నీవు కోపంతో పిల్లిని తన్నేస్తావు. పిల్లల మీద అరుపులు, పొరుగువానిని అసహ్యించుకోవటం, నీ ముఖం నిండా ఈ రకమైనవే కనిపిస్తాయి. “నేను చేసేదంతా పని, పని మరియు ఎవ్వరూ దానిని మెచ్చుకొనేవారుకారు”.

నేనిటువంటిది చేశాను కాబట్టి నీ పరిస్థితి ఎలా ఉంటుందో నాకు బాగా తెలుసు. పిల్లలు ఇంటికొచ్చినప్పుడు మీరెందుకు బడిలో ఏడుగంటలే ఉంటున్నారు, పధ్నాలుగు గంటలు ఉంటే బాగుండునని ఆలోచిస్తాము?

ఇది దేవునిని బాధపరుస్తుందని నీకు తెలుసా? నిన్ను చెడ్డవానిగా కనబరచాలని నా ఉద్దేశ్యం కాదు. నేనిక్కడ చెప్పాలని ప్రయత్నించేదేమంటే దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు నమ్మినట్లయితే, ఆ ప్రేమకు నీవు ప్రతిస్పందిస్తావు ఆ ప్రేమ నీ హృదయాన్ని నింపుతుంది. ఆ ప్రేమ అందరి మీద కుమ్మరింపబడునట్లుగా నీవు నడుచుకుంటావు. నీవు మధురమైన హృదయాన్ని కలిగి, దయార్ధ హృదయ ఫలాన్ని కలిగిన వాడిలా ఉంటావు.

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనే సత్యం నీవు తెలుసుకోగలిగితే, నీకు స్వస్థత వస్తుంది, నీలో అభివృద్ధి వస్తుంది, నీ అవసరాలన్నీ తీర్చబడగలవు. ఎందువలన? నీవిక విశ్రాంతి తీసుకోడానికి మొదలు పెట్టగలుగుతావు.

దేవుడు మనకు కావలసిన వస్తువులన్నీ ఎందుకు ఇవ్వడం లేదంటే, వాటిని పొందుట కొరకు మనం అవిశ్రాంతంగా పాటుపడటం వలన, దేవుడు ఇవ్వడానికి మనం అందుబాటులో ఉండుటలేదు. ఆయనపై ఆధారపడి విశ్రాంతి తీసుకొనమంటున్నాడు. ఆయనను ప్రేమించమంటున్నాడు. ఆయన ప్రేమకు పాత్రుడవై, దానిని తీసుకోవాలని నిన్ను కోరుతున్నాడు.

దేవునిని నీవు ప్రేమిస్తూ ఉంటే ఆ ప్రేమను సాతాను ఆపివేయలేడు. ఎందుకంటే నీవు ప్రేమించేవాడి గాను, దానిని ఇచ్చేవానిగాను ఉన్నావు. నీవు ప్రేమించలేకపోతే దానిని ఇవ్వలేవు.

ద్వితీ.కా. 7:6 ఆఖరి భాగంలో "దేవుడు మిమ్ములను ప్రత్యేక జనాంగముగా ఏర్పాటు చేసుకున్నాడని" చెప్పుచున్నాడు. ప్రస్తుతము నీ యొక్క పని నీ ఇంటిలో, నీకుటుంబముతో కలిసి ఉండటం కొరకే, కాని దేవుడు నిన్ను పిలిచాడు. నీవు నిజంగా దేవుని చేత వాడబడాలని తలంచినట్లయితే, దేవుని చేత ఉపయోగపడగలవు. మొదట దీన్ని నీ జీవితంలో పునాదిగా చేసుకో. *దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు తెలుసుకో.*

నీ కొరకు నీ అవసరాల కొరకు నీ ఆత్మీయ శక్తినంతా ధారపోయకు. నీకేది కావాలో మామూలుగా అడుగు. తదుపరి ఇతరుల అవసరాలు తీర్చుటకు నీ విశ్వాసాన్ని అభివృద్ధి పరచుకో, ఆయన యందు విశ్వాసముంచి తన తండ్రి సముఖానికి వచ్చే జనులందరి అక్కరను తీర్చుదానికి, యేసు ప్రార్ధన చేసి తన తండ్రి ముఖం వైపు చూసేవాడు.

తరువాత దేవుని వాక్యాన్ని బోధించి, వారిపై చేతులుంచగా, వారు అద్భుతాలను పొందుకున్నారు. ఆయనెక్కడో మూలన కూర్చొని, దేవుని యందు విశ్వాసముంచడము, తనకు కావలసిన వాటికొరకు మాత్రమే పాటుపడలేదు. నీకేది కావాలో దాని కొరకు దేవునిని నీవు అడుగవచ్చు. కాని ఈ అవసరాలు వాస్తవంగా నీకు అవసరాలై యుండాలి. నీయొక్క నిజమైన అవసరాలు, ఇతరుల అక్కరలను తీర్చుడమై యుండాలి.

నిజమైన అభివృద్ధి అనేదానికి వివరణ ఏమంటే దేవుడు నీకిచ్చిన శక్తి సామర్థ్యాలను, నీ దగ్గరకు వచ్చేవారి అవసరాలు తీర్చబడడానికి

ఉపయోగించడమే. ఇతరుల అక్కరలు మొదటగా తీర్చడానికి దేవుని ప్రేమ మనకు సామర్థ్యాన్ని కలుగచేస్తుంది. ఇతరుల కొరకు పనిచేయడానికి, ప్రేమంటే సరైన ఆలోచనలు లేని వారిని అనగా ప్రశంసాపాత్రులు కాని వారిని ప్రేమించాలనే దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని నీవు ఆలోచిస్తున్నావా?

నిన్ను ప్రేమించేవారినే నీవు ప్రేమిస్తే దాని వలన నీకు వచ్చేదేముంది? ప్రత్యేకత ఏమిలేదుకదా! ఏ పాపి అయినా అలానే చేస్తాడు. ప్రేమింపబడని వారిని నీవు ప్రేమించినట్లయితే, నీవు గట్టిగా అలా ప్రేమిస్తూ ఉంటే, అలా *ప్రేమిస్తూనేవుంటే* అప్పుడు దేవుని ప్రేమ వారిలో మార్పు తీసుకువస్తుంది.

ఇలా చేయడానికి ఒక సంవత్సర కాలం పట్టవచ్చు, లేదా ఐదు సంవత్సరాలు పట్టవచ్చు, లేదా ఇరవై ఐదు సంవత్సరాలు పట్టవచ్చు, కాని దీనిలో విలువ ఉంది. *ఎంతకాలము యేసు నీ కొరకు ఎదురు చూచాడు?*

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు నీ చుట్టుపట్ల ఉన్న వారందరిని కూడ ప్రేమిస్తున్నాడు. రక్షింపబడిన వానినైనా, పాపినైనా, దేవుడు ప్రేమిస్తున్నాడు మరియు ఆయన ప్రేమను ఇతరులకు పంచడానికి నిన్ను ఒక సాధనంగా ఉపయోగించుకుంటాడు.

బయటకు అడుగుపెట్టడానికి భయపడకు, దేవుని ప్రేమ నీలో ఉన్నటువంటి భయం నుండి, తీర్పు నుండి నిన్ను బయటకు తెచ్చి స్వతంత్రునిగా చేస్తుంది. నీకు ప్రేమించే శక్తిని దేవుడిచ్చాడు. నీ చుట్టుపక్కన ఉన్న వారికి ప్రచురించడానికి నిశ్చయించుకో. ఇతరులతో స్నేహంగా ఉండటానికి ఇది మొదటి మెట్టు. ఇతరులతో స్నేహంగా ఉండడం మరియు దేవుని శరీరమైన ప్రజలకు నీవు ఆశీర్వాదకరంగా ఉండడానినే నీ పనిగా పెట్టుకో.

ప్రజలను నీ యింటికి భోజనానికి పిలువు. ప్రజలు నీ దగ్గరకు వచ్చి, నిన్ను దర్శించునట్లుగా ఉండు. ఇతరులతో కరచాలనం చేస్తూ నవ్వుతూ

ఉండు. నీద్వారా దేవుడు చేయవలసిన కొంత పని ఉంది. ఈ ప్రపంచంలో ఎవరిని ఉపయోగించనంతగా దేవుడు నిన్ను ఉపయోగించాలనుకుంటున్నాడు.

నీవొక్కడివే కాదు, సేవచేయగలిగిన వారు కొంతమంది ఉన్నారు. నీవు తప్ప అటువంటి వారి దగ్గరకు ఎవరు వెళ్ళలేరు. ఆయన ప్రేమతో ఇతరులను చేరడానికి మార్గం చూపించమని దేవునిని అడగండి.

# 7

# దేవుని ప్రేమ నిన్ను మారుస్తుంది

"మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని (ప్రాయశ్చిత్తార్ధబలి) పంపెను. ఇందులో ప్రేమయున్నది".

—1 యోహాను 4:10

దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. కాని మనలో చాలామంది వాస్తవంగా దేవుడు మనలను ప్రేమిస్తున్నట్లు తెలుసుకోలేక పోతున్నాము. నేను ఈ విషయంపై చదువుచున్నప్పుడు నాకు బయల్పరచినదేమంటే — దేవుడు మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడో అనేది మన అంతరాత్మలో వాస్తవంగా తెలుసుకోగలిగితే, మనం ఉత్తేజితులమై, ఇదివరకు మనమెలా ఉన్నామో దానికంటే భిన్నమైన రీతిగా ఉంటాము.

*నీపట్ల దేవుని ప్రేమ కొరకు ధ్యానించు.* అదే నీలో మార్పు తెస్తుంది. నీకు అయిష్టమైనదేదైనా నీలో ఉన్నట్లయితే "*నీకు తెలుసునని నీవు గ్రహిస్తే* దేవుని ప్రేమ నిన్ను మారుస్తుంది."

ఇతరులు నిన్ను ప్రేమిస్తున్నారని నీవెలా గ్రహించగలవు? ఇది ఎంతగానో నీలో మంచి ఆలోచన తెచ్చినట్లయితే మంచిదే. నీలో చెడ్డగా ఉన్నావనే ఆలోచన వచ్చినట్లయితే? చాలమంది ఈ పుస్తకం చదివే వాళ్ళు వాళ్ళను వాళ్ళే అసహ్యించుకుంటారని దేవుడు నాతో చెప్పాడు. నీవేమి చేస్తున్నావో వాటిని అసహ్యించుకొంటూ మరియు నీవు నూతన సృష్టిగా ఉండుటకు సమ్మతించకపోతే నీవు ఎప్పుడు పాత స్వభావంతో ఘర్షణపడుతు ఉన్నావన్నమాట.

నీవు అన్ని సమయాల్లో నేను చెడ్డవాడినని, నీవంటె నీకు ఇష్టం లేక, నిన్ను నీవు అసహ్యించుకొంటు, నీవెంతటి ప్రత్యేకమైన వాడివో నీవు గ్రహించనంతకాలం నీవు ప్రత్యేకంగా ఏమిచేయలేవు. బైబిలు గ్రంథంలో “అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు?” (సామెతలు 23:7) ఇలా ఎందుకు జరుగుతున్నదంటే *దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడనే* సత్యాన్ని నీవు గ్రహించలేక పోవడమే. దేవుడు నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నాడు అనేది నీవు తెలుసుకోలేక పోతున్నావు.

ప్రతి దినము నీవు ఆయనతో ఉండాలని దేవుడు కోరుకొనుచున్నాడు. ఇదే నీలో మార్పు తెస్తుంది. నీవు నీ జీవితమును దేవుని ముందు ఉంచకపోతే, ఆయన నీలో ఏమి చేయాలని తలంచుచున్నాడో అది చేసే అవకాశం పోగొట్టుకుంటావు. ఆయన నిన్ను ప్రేమిస్తూ, ఆయన ప్రేమ నీలో ఉండగలుగునట్లుగా నీవు జీవిస్తూ, నీ వ్యక్తిగత సమయాన్ని దేవునితో గడుప గలిగితే, అది నీ జీవితంలో ఆత్మీయ ఎదుగుదల కలుగుజేస్తుంది. నీలో ఉన్న ఆత్మీయ జీవితాన్ని బలపరుస్తుంది.

మానవులలో అత్యధికులు బద్ధకస్తులై ఉంటూ, ఇలాంటి పనిచేయరు. ఎవరైనా వారికి బదులుగా ఇలాంటి పనిచేస్తారేమోనని ఎదురుచూస్తారు. సాకులు చెప్పవద్దు. ఈ పుస్తకం చదివే ప్రతివాడు, ఎవరైతే దేవునితో సహవాసం లేకుండా ఉంటారో, వారు దోషిగా భావిస్తారు. ఎందుకంటే సాతాను వచ్చి నేరారోపణ

చేయబడిన వాని ప్రక్కను నిలువబడి "నాకీ ఒక్కపనే కాదు. చేయడానికనేకం ఉన్నాయంటాడు".

ఇదెలా సాగుతుందో నాకు తెలుసు. సాతానుడు ఒక సాకు తర్వాత ఇంకొకటి నీకిస్తూనే ఉంటాడు, దేవుని పట్ల శ్రద్ధకలిగి, మరియు ఆయనకు మొఱ్ఱపెట్టుము దేవుడు నిన్ను శక్తిమంతునిగా చేస్తాడు. పౌలు ఫిలిప్పీ. పత్రిక 4:13లో చెప్పినదేమంటే "నన్ను బలపరచువానియందే సమస్తమును చేతును మరొక మాటలో చెప్పాలంటే యేసు క్రీస్తు నందు దేవుని దృష్టిలో చేయలేనిదంటు ఏమీ లేదు."

నీలో ఉన్న దోషాలను నీకు దేవుడు చూపించిన వెంటనే, నీవు శక్తివంతంగాను, విజయవంతంగాను లేచి వాటిని పూర్తిగా త్రిప్పి కొట్టగలవు. నీవు లేచి దేవుని ప్రేమను తీసుకుంటు, నీవు మంచివాడవు కావని చెడిపోయావని మురికి అబద్ధాల సాతానుడు చెప్పే మాటలను తిరస్కరించినట్లయితే, నీవు విజయం వైపు ప్రయాణం చేస్తున్నావన్న మాట.

ఇప్పుడు నీవు భయంకరమైన కార్యములు చేస్తూ ఉండవచ్చు. కాని నీవు నీ అంతరంగములో నూతన వ్యక్తినని నమ్మినట్లయితే, నీవు చేసే పనులు వేరుగా వుంటాయి. నీవు లేచి ఈ రీతిగా చేప్పేవరకు నీలో మార్పు రాదు. ఒక చిన్న విషయంలో కూడ అలా నడుచుకోలేవు. "దేవా! నిన్ను స్తుతించుచున్నాను. నేను నీకు ప్రత్యేకమైన వాడిని. నేను పవిత్రుడను. దేవుడు నన్ను ఏర్పాటు చేసుకున్నాడు. ఆయన గొర్రెపిల్ల రక్తముద్వారా నన్ను శుద్ధీకరించాడు. అదే రీతిగా నేను నడుచుకుందామనుకుంటున్నాను. నేను సాతానును లెక్క చేయను. నేనెన్ని తప్పులు చేశాను. దేవుడు నన్ను తీసుకొని ఆయనలో నన్ను నడిపిస్తున్నాడు. *నా దోషములన్నీ శుద్ధీకరించాడు!*".

నిన్ను గురించి నీవు అర్థం చేసుకొని, దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని

తెలుసుకున్నప్పుడు, ఏ ఒక్కటి కూడ నిన్ను ఓడించలేదు. వాటన్నింటిపై నీకు విజయం కలుగుతుంది.

నీవు వీటన్నిటిని అధిగమించే వాడిగా ఉండాలనుకుంటున్నావా? దీనికి జవాబు చెప్పు. లేదా నీవు ఏదో ఒక సమస్యను అధిగమించాలనుకుంటున్నావా? ఈ ఒక్క మార్గంలోనే నీవు ఎదగగలవు. నీకు ఏ సమస్య లేదనుకున్నప్పుడు, నీవు ఏ సమస్యను అధిగమించాల్సిన అవసరం లేదనుకున్నప్పుడు, దేనికొరకు నీ యొక్క విశ్వాసమనే పళ్ళు విరగ్గొట్టుకోవాలని చూస్తున్నావు?

నీకు వ్యతిరేకంగా వచ్చే ప్రతి సమస్యను తీసుకొని, అది నీవు అభివృద్ధి పొందడానికి ఒక అవకాశంగా ఉపయోగించుకో. దీనిద్వారా దేవుడు నీలో ఏమి చేస్తాడో తెలుసుకో. ఎందుకంటే దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు. నీవు దేవునిపై ఆధారపడినట్లయితే దేవుడు నిన్ను ప్రేమిస్తాడు, నీవు దేవుని ప్రేమిస్తావు. ఇలా చేస్తే విశ్వాసము ద్వారా పనిచేయాలనే ప్రయత్నాలు మాని, విశ్రాంతి తీసుకో.

దేవుడు నిన్ను ప్రేమించి, నీవు దేవుని ప్రేమించినట్లయితే, నీవు ఆత్మపానము చేసిన వాడిలా ఉంటావు. అలా చేస్తే నీ జీవితములో ఏ పరిస్థితులు నిన్ను నిలువరించ జాలవు. దేవుని ప్రేమలో కొనసాగగలవు.

పరిశుద్ధాత్మలో నేను బాప్తీస్మం తీసుకున్నప్పుడు, మొదట మూడు వారాలు దేవుని ప్రేమను ఆస్వాదించిన వాడిగానే ఉన్నాను. ప్రజలు నన్ను చూచి "నీలో ఉన్న తప్పేమిటి? నీవు చాల మారిపోయావు. జాయిస్, నేను నమ్మలేకపోతున్నాను. నీకేమి సంభవించినదని" అన్నారు. వీళ్ళే మూడు వారాలనంతరం నా వద్దకు వచ్చి "నీ జీవితంలో ఏమి సంభవించినదని" అడిగారు?

వాళ్ళను ఒప్పించడానికి నేనేమీ చెప్పలేదు గాని, నా ప్రవర్తనలో అది వాళ్ళు చూచారు. దేవుని ప్రేమలో నీవు నడిచినట్లయితే, నీవు ఎల్లప్పుడు నవ్వుతూ ఉంటావు. నీవు అందంగా ఉండగలవు. నీవు బలము, శక్తి గలవానిగా

ఉంటావు. నీలో చాలా మార్పు వచ్చింది కాబట్టి నీ ప్రజలకు సేవచేయ గలవు. ఎందుకంటే నీవు పరిశుద్ధాత్మలో నింపబడ్డావు. నీ ప్రతి అవసరాన్ని పరిశుద్ధాత్మదేవుడు తీరుస్తూ ఉంటాడు.

నీకు నీవు ఈ రీతిగా చెప్పాలి "*దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు.* హల్లెలూయా! దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు. నేను దేవునికి ప్రత్యేకమైన బిడ్డను! దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు!" ఇప్పుడు నీవు వెళ్ళి గొప్ప విశ్వాసంతో గంతులు వేస్తూ, దేవుని యందు నమ్మికయుంచుము.

# నూతన జీవితానుభవము

యేసుప్రభువును నీ జీవితములోనికి ప్రభువుగా, రక్షకునిగా ఏనాడు అంగీకరించకపోతే, ఇప్పుడైనా అలా చేయమని నిన్ను ఆహ్వానిస్తున్నాను. నీవు ఈ క్రింది ప్రార్థనచేసి, దాన్ని నీవు మనఃపూర్వకంగా అంగీకరించినట్లయితే, నీవు క్రీస్తులో నూతన జీవితాన్ని అనుభవించగలవు.

> "తండ్రివైన దేవా! యేసుక్రీస్తుని కుమారుడని, లోకరక్షకుడని నేను నమ్ముతున్నాను. ఆయన నా కొరకు సిలువలో మరణించాడని, నా పాపములన్నీ భరించాడని నమ్ముచున్నాను. నా పాప ప్రాయశ్చిత్తార్ధ మూల్యం ఆయన చెల్లించాడు. నాకు రావలసిన శిక్షను ఆయన తీసుకున్నాడు. నేను వెళ్ళవలసిన నరకానికి ఆయన వెళ్ళి జయకరముగా తిరిగి వచ్చాడు. యేసు మరణంనుండి పునరుత్థానుడై, ఇప్పుడు నీ కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. యేసూ! నీవు నాకు కావాలి. నా పాపాలు క్షమించి, నాకు రక్షణ దయచేసి, నా హృదయంలో నివసించడానికి రమ్ము. నేను తిరిగి జన్మించాలని ఆశపడుతున్నాను".

యేసు నీ హృదయంలో నివసిస్తున్నాడని ఇప్పుడు నమ్ము. ఇప్పుడు నీవు క్షమించబడ్డావు, నీతిమంతునిగా తీర్చబడ్డావు. నీవిక పరలోకమునకు వెళ్ళగలవు.

దేవుని వాక్యాన్ని బోధించే ఒక మంచి క్రైస్తవ దేవాలయాన్ని కనుగొని, క్రీస్తు నందు ఎదుగుట ప్రారంభించు. దేవుని వాక్యజ్ఞానం గాక మరేది నిన్ను మార్చలేదు. యోహాను 8:31-32లో "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును".

నీవు దేవుని వాక్యమందు నిలిచియుండి, నీ హృదయంలో లోతుగా దాన్ని నాటుకొనేలా చేయుము. 2 కొరింథీయులకు 3:18 ప్రకారం నీవు వాక్యాన్ని గ్రహించినట్లయితే, యేసు క్రీస్తు స్వరూపములోనికి మార్చబడతావు.

నీవు యేసును అంగీకరించానని నాకు తెలియపర్చుము. యేసుక్రీస్తు నందు నూతన జీవితాన్ని ఎలా ప్రారంభించాలనే దాన్ని గూర్చి ఉచితంగా ఇచ్చే పుస్తకం కొరకు అడుగు.

*ప్రేమతో*
*జాయిస్*

# రక్షణ కొరకు ప్రార్థన

దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు మరియు ఆయన నీతో వ్యక్తిగత సంబంధమును కలిగియుండాలని ఆశిస్తున్నాడు. నీవు ఇంకను యేసును నీ స్వంతరక్షకునిగా అంగీకరించనియెడల ఇప్పుడే దానిని చేయుము. మీరు కేవలం మీ హృదయమును ఆయన కొరకు తెరచి ఈ ప్రార్థనను చేయుము.

"తండ్రీ, నేను నీకు వ్యతిరేకముగా పాపము చేసియున్నానని నాకు తెలియును. నన్ను క్షమించుము. నన్ను శుద్ధునిగా చేయుము. నేను మీ కుమారుడైన యేసులో నమ్మికయుంచుదునని వాగ్దానం చేయుచున్నాను. ఆయన నాకొరకు మరణించియున్నాడని - ఆయన సిలువపై మరణించినప్పుడు నా పాపములన్నింటిని ఆయన మోసాడని నేను నమ్ముదును. ఆయన మరణము జయించి తిరిగి లేచాడని నేను నమ్ముచున్నాను. నేను ఇప్పుడే నా జీవితమును యేసుకు అర్పించుచున్నాను.

తండ్రీ, మీ క్షమాపణ మరియు నిత్యజీవమనే బహుమతులను బట్టి మీకు వందనములు. నీ కొరకు జీవించుటకు నాకు సహాయం చేయుము. యేసు నామములో ప్రార్థించుచున్నాను. ఆమేన్."

నీవు నీ హృదయముతో ప్రార్థించినప్పుడు దేవుడు నిన్ను అంగీకరించి, పరిశుద్ధ పరచి మరియు ఆత్మీయ మరణమనే బంధకము నుండి నిన్ను విడిపించెను, సమయం తీసుకొని ఈ లేఖనములను చదివి మరియు ధ్యానించి మరియు మీ నూతన జీవితంలో ఆయనతో నడచుచున్న ఈ ప్రయాణంలో దేవుడు మీతో మాట్లాడునట్లు ఆయనను అడుగుము.

- యోహాను 3:16
- 1 కొరింథీ 15:3-4
- ఎఫెసీ. 1:4
- ఎఫెసీ 2:8-9
- 1 యోహాను 1:9
- 1 యోహాను 4:14-15
- 1 యోహాను 5:1
- 1 యోహాను 5:12-13

నీవు క్రీస్తుతో నీ సంబంధముతో ఎదుగుటకు ప్రోత్సహించబడునట్లుగా బైబిలును నమ్మే సంఘమును మీరు కనుగొనునట్లు దేవుని సహాయంకొరకు అడగండి. దేవుడెల్లప్పుడు మీతోనే ఉంటాడు మరియు దేవుడు మీ కొరకు దాచియుంచిన సమృద్ధియైన జీవితమును మీరు జీవించునట్లు ఆయన మిమ్మును నడిపించును.

# రచయితను గురించి

జాయిస్ మేయర్ ప్రపంచంలోని ప్రసిద్ధిగాంచిన క్రియాపూర్వకమైన బైబిల్ బోధకులలో ఒకరు, ఆనందించుడి ప్రతిదిన జీవితం అనే ఆమె టివి మరియు రేడియో కార్యక్రమాలు ప్రపంచమంతటా వందలకొలది టివి నెట్‌వర్క్స్ మరియు రేడియో స్టేషన్స్‌లో ప్రసారమవుతుంది.

జాయిస్ వందల కంటే ఎక్కువ ఉత్తేజకరమైన పుస్తకాలను రచించారు. ఆమె పుస్తకాలలో ఉత్తమంగా అమ్ముడైన పుస్తకాలు – *గాడ్ ఈస్ నాట్ మ్యాడ్ ఎట్ యు; మేకింగ్ గుడ్ హ్యాబిట్స్; బ్రేకింగ్ బ్యాడ్ హ్యాబిట్స్; డు యువర్ సెల్ఫ్ ఎ ఫేవర్. ఫర్‌గివ్; లివింగ్ బియాండ్ యువర్ ఫీలింగ్స్; పవర్ థాట్స్; మనస్సే ఒక రణరంగం; లుక్ గ్రేట్ ఫీల్ గ్రేట్; ద కాన్ఫిడెంట్ వుమన్; ఐ డేర్ యు; మరియు నెవర్ గివ్ అప్!*

జాయిస్ ప్రపంచమంతటా అనేకమంది వేలమంది ప్రజలతో మాట్లాడునట్లు సంవత్సరమంతటా సదస్సులను నిర్వహిస్తూ విస్తారంగా ప్రయాణిస్తూ ఉంటారు.

Joyce Meyer Ministries—India
Post Bag No. 1
Jubilee Hills, Hyderabad
India
www.jmmindia.org

**Go to tv.joycemeyer.org to watch Joyce's messages in a variety of different languages.**

**You can also request Prayer on Toll Free number: 1800 3454 007**



## నీకొరకు దేవుడు కలిగియున్న బహుమానమును పరిశోధించుము: నిబంధనలు లేని ప్రేమ!

ఈరోజు – దేవుని శక్తి మరియు ప్రేమలోని ప్రతి అణువు మీకొరకు అందుబాటులో ఉన్నది! మీరు కేవలం జనసమూహములో ఒకరు కాదు. మీరొక్కరే ఈ లోకములో ఉన్నంతగా దేవుడు మిమ్ములను ప్రేమిస్తున్నాడు. సమస్య ఏదనగా, ఇతర ప్రజలందరి వలెనే మీరు దీనిని అర్థం చేసుకోలేకపోవచ్చు...లేక మీరు మీ మనస్సుతో ఆలోచించి నట్లయితే మీ హృదయముతో దీనిని భావించలేరు. ఈ ఉత్తేజపూరితమైన ఈ పుస్తకములో శక్తివంతమైన వర్తమానములు ఈ క్రింది విషయాలను మీకు తెలియ జేస్తుంది:

- మీ అంతరంగములోని దేవుని ప్రేమను ఎలా గుర్తించాలి
- మీరు దేవునితో సవ్యముగా ఉన్నట్లయితే ఆశ్చర్యపడుటను ఎలా ఆపగలరు
- దేవుని ప్రేమను గురించిన అద్భుతమైన ప్రత్యక్షతను ఎలా అనుభవించగలరు
- జీవితములోని బాధాకరమైన పరిస్థితులలో కూడా ఎలా దేవుని కనుగొనగలరు
- దేవుని ప్రేమ మిమ్ములను పూర్తిగా ఎలా మారుస్తుంది

జాయిస్ మేయర్ జీవితాన్ని మార్చిన ఆమె అంతరంగ భావనలు మరియు ప్రత్యక్షతలను మరియు దేవుని ప్రేమకొరకు ద్వారములను తెరచే జ్ఞానవాక్కులతో కూడిన లేఖనములను ఆమె ఇందులో పంచుకున్నారు... మరియు అవి మీ మీద వ్యక్తిగతముగా ప్రసరించును గాక!

JOYCE MEYER
MINISTRIES®
Sharing Christ – Loving People

Post Bag No. 1, Jubilee Hills,
Hyderabad - 500 033